GSTIN-NO:36FKPSI308PIZX
epaper:tmedia.net.in
టి-మీడియా
సామాజికం... ప్రజల పక్షం
మెయిన్ : శనివారం- అక్టోబర్ 26-2024 పేజీలు : 4

ఏమిటీ మీ ఏడుపు

- సబర్మతిని ఫ్రంట్ నిర్మించుకుంటారు
- మూసి రివర్ ఫ్రంట్ ఏర్పాటు చేస్తే అడ్డుకుంటారు
- ఫ్యూచర్ సిటీ ఏర్పాటు చేస్తుంటే బిజెపి వణకి పోతుంది
- కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ నిప్పులు

టీ మీడియా, అక్టోబరు 25,హైదరాబాద్ బ్యూరో : అంతర్జాతీయ స్థాయిలో గాంధీ ఐడియాలజీ కేంద్రంగా హైదరాబాద్ లోని బాపూ ఘాట్ ను అభివృద్ధి చేస్తామన్నారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి. ప్రపంచమంతా హైదరాబాద్ వైపు చూసేలా బాపూ ఘాట్ ను తీర్చిదిద్దుతామని చెప్పారు. ప్రైవేటు మీడియా నెట్ వర్క్ నేడు నిర్వహించిన సదరన్ రైజింగ్ సమిత్ లో సిఎం మాట్లాడుతూ, . ఈసా, మూసా నదులు కలిసే చోట బాపూ ఘాట్ ఉందన్నారు. పటేల్ విగ్రహంలా బాపూ ఘాట్ లో గాంధీజీ విగ్రాహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు.

బాపూ ఘాట్ ను వ్యతిరేకిస్తున్న బిజెపి

మూసీ పునరుజ్జీవాన్ని, బాపూ ఘాట్ అభివృద్ధిని బీజేపీ వ్యతిరేకిస్తోందని మండిపడ్డారు రేవంత్ . గాంధీ వారసులుగా తాము బాపూ ఘాట్ ను అంతర్జాతీయ స్థాయిలో అభివృద్ధి చేసి తీరుతామని స్పష్టం చేశారు. దీన్ని బీఆర్ఎస్, బీజేపీ ఎందుకు అడ్డుకోవాలని చూస్తున్నాయి? అని సీఎం ప్రశ్నించారు. గుజరాత్ లో సబర్మతి రివర్ ఫ్రంట్ నిర్మించుకోవచ్చు కానీ తాము మూసీ పునరుజ్జీవం చేస్తామంటే మీ బీజేపీ నేతలు అడ్డుకుంటున్నారెందుకు అని నిలదీశారు. ఎందుకంటే తాము గుజరాత్ కు పోటీ ఇవ్వబోతున్నామని , దీంతో తెలంగాణను, హైదరాబాద్ ను ఫినిష్ చేయాలని బీజేపీ నేతలు తమ ప్రభుత్వ నిర్ణయాన్ని అడ్డుకుంటున్నారని ఆరోపించారు.

ఫ్యూచర్ సిటీతో బిజెపిలో వణకు

ఫ్యూచర్ సిటీ, రీజనల్ రింగ్ రోడ్డు, రేడియల్ రాడార్, ఇరిగేషన్ ప్రాజెక్టులతో తెలంగాణ పురోగతి సాధించి గుజరాత్ కు పోటీ ఇస్తుందనే విషయం తెలిసే మా ప్రయత్నాలను ఆపేందుకు బీజేపీ, బీఆర్ఎస్ కలిసి ప్రయత్నం చేస్తున్నాయన్నారు. బీఆర్ఎస్ వ్యతిరేకించిన మరుసటి రోజే కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రభుత్వ నిర్ణయాన్ని తప్పుబడతారని ధ్వజమెత్తారు. రేవంత్ రెడ్డి ఫ్యూచర్ సిటీ నిర్మిస్తే సమస్య ఏంటని నిలదీశారు.

మా రాష్ట్రాలపై మీకు చిన్నచూపు ఎందుకు..

దక్షిణాది రాష్ట్రాలపై కేంద్ర ప్రభుత్వం చిన్నచూపు చూస్తోందని రేవంత్ రెడ్డి ఆరోపించారు. సౌత్ స్టేట్స్ కు ప్రధాని మోడీ అందించిన సహకారం చాలా తక్కువ అని అన్నారు. దక్షిణాది రాష్ట్రాలకు కేంద్రం పెద్దగా నిధులు ఇవ్వకపోయినా ఇక్కడి ఓట్లు కావాలని ఎలా అడుగుతారని ప్రశ్నించారు.నార్త్ స్టేట్స్ తో పోలిస్తే సౌత్ స్టేట్స్ ఎక్కువ పన్నులు చెల్లిస్తున్నా వాటిలో తిరిగి పొందేది మాత్రం చాలా తక్కువ వాటా ఉందన్నారు. కేంద్రానికి మేం ఒక్క రూపాయి పంపిస్తే తిరిగి వెనక్కి వస్తున్నవి కేవలం రూ.40 పైసలు మాత్రమేనన్నారు. అదే యూపీ నుంచి పన్నుల ద్వారా కేంద్రానికి రూపాయి వెళ్తే రూ.7, బిహార్ కు రూ.6 వెనక్కి వస్తున్నాయన్నారు. కేంద్ర ప్రభుత్వ నిర్ణయాలను దక్షిణాది రాష్ట్రాలు ఆహ్వానిస్తున్నా నిధుల విషయంలో మాత్రం వివక్ష జరుగుతూనే ఉందని విమర్శించారు. ప్రధాని మోడీ ఉత్తర భారత దేశానికి చెందిన వ్యక్తి కావడమే ఈ ప్రాంతాన్ని పట్టించుకోకపోవడానికి కారణం అని పేర్కొన్నారు.

ప్రభుత్వాన్ని కూల్చాలని చూసింది..

తమ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే బిఆర్ఎస్ నేతలు తనను పడగొట్టాలని అనుకున్నారని , దాంతో బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలే తనకు మద్దతుగా నిలిచారన్నారు. పదేళ్లు ప్రభుత్వాన్ని నడిపించిన గత సీఎం కేసీఆర్ పది సార్లు కూడా సెక్రటేరియట్ కు రాలేదని గుర్తు చేశారు.. ప్రతిపక్ష హోదా ఇస్తే పది నిమిషాలు గవర్నర్ స్పీచ్ లో కూర్చుని వెళ్లిపోయారని ధ్వజమెత్తారు. ప్రజాస్వామ్యంపై కెసిఆర్ కు నమ్మకం ఉంటే ఎందుకు బయటకు రావడం లేదని ప్రశ్నించారు.కెసిఆర్ తాను ఒక జమీందార్ అని భావిస్తున్నారని, అందుకే బయటరు రావడం లేదని విమర్శించారు. ప్రజలు ఎన్నుకుంటే తాము అధికారంలోకి వచ్చామని అంటూ మీకు నచ్చకుంటే ఇంట్లో కూర్చోండి. మా ప్రభుత్వాన్ని పని చేయనివ్వండి అన్నారు. తమ ప్రభుత్వ ప్రయత్నాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలు అంతా గమనిస్తున్నారన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో వచ్చిన ఫలితాలకో కేసీఆర్ ప్రజల ఆలోచనను అర్థం చేసుకోవాలన్నారు.

మిగతా 4లో

పత్తిని అమ్ముకోవడానికి 'వాట్సాప్' సేవలు

- మంత్రి తుమ్మల నాగేశ్వరావు

టీ మీడియా,అక్టోబర్ 25,హైదరాబాద్ బ్యూరో : రాష్ట్రంలో పత్తి రైతులకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గుడ్ న్యూస్ చెప్పారు.లిపత్తిని అమ్ముకోవడంలో ఎలాంటి జాప్యం జరుగొద్దని 'వాట్సాప్' సేవలు ప్రారంభించామని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. పత్తి రైతుల సౌకర్యార్థం రాష్ట్ర ప్రభుత్వం వాట్సాప్ సేవలను అందుబాటులోకి తీసుకొచ్చిందని తెలిపారు. వాట్సప్ నెంబర్ 8897281111 ద్వారా పత్తి అమ్మకం, కొనుగోలుకు సంబంధించిన వివరాలు అందించేందుకు వ్యవసాయ మార్కెటింగ్ శాఖ సిద్ధమైంది. మంత్రి తుమ్మల ఆదేశాల మేరకు పత్తి పంట క్రయవిక్రయాలలో ఎలాంటి జాప్యం జరగకూడదని ఈ సేవలను ప్రారంభించింది.

పత్తి కొనుగోళ్లు, అమ్మకం, అర్హత, తదితర వివరాలు, చెల్లింపు స్థితి, సీసీఐ సెంటర్లలో వేచి ఉండే సమయం వంటి వివరాలను రైతులు తమ ఇంటి వద్దనే ఉండి ఈ నెంబర్ ద్వారా తెలుసుకోవచ్చని మంత్రితెలిపారు. రైతులందరూ మార్కెటింగ్ శాఖ తీసుకొచ్చిన ఈ వాట్సాప్‌ను ఉపయోగించి ఎలాంటి ఇబ్బందులు పడకుండా పత్తిని విక్రయించుకోవాలని రైతులకు తెలిపారు. పింజ రకము(బీబీ మోడ్)క్వింటాకు రూ.7521, (పింజ పొడవు 29.5 నుంచి 30.5(మి. మీ), మైక్రోనీర్ విలువ 3.5 నుంచి 4.3) గా, పింజ రకము (బీబీ ఎస్పీ ఎల్) క్వింటాకు రూ.7471(పింజ పొడువు (మి. మీ) 29.01 నుండి 29.49, మైక్రోనీర్ విలువ 3.6 నుండి 4.8) గా, పింజ రకము (మెక్) క్వింటాకు రూ.7421 (పింజ పొడువు (మి. మీ) 27.05 నుంచి 28.5, మైక్రోనీర్ విలువ 3.5 నుండి 4.7) గా పత్తికి కనీసం మద్దతు ధర ప్రభుత్వం ప్రకటించడం జరిగిందన్నారు.

పత్తిలో తేమ 12% మించకుండా ఉండాలని, 8% నుంచి 12% మధ్య ఉన్న పత్తికి మాత్రమే మద్దతు ధర లభిస్తుందని మంత్రి తెలిపారు. తేమ శాతం ఎక్కువగా ఉన్న పత్తికి తక్కువ మద్దతు ధర లభిస్తుందని, రైతులు తమ పత్తిని పూర్తిగా ఎండబెట్టి తేమ శాతం తక్కువగా ఉందని నిర్ధారించుకున్న తర్వాతనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకొచ్చి అమ్ముకోవాలనిసూచించారు. పత్తిని సులభంగా విక్రయించేందుకు మార్కెటింగ్ శాఖ అన్నీ రకాల ఏర్పాట్లు చేస్తుందని, రైతులంతా మార్కెటింగ్ శాఖ తీసుకొచ్చిన వాట్సాప్ చాట్ ఉపయోగించి ఎలాంటి ప్రయాసాలు పడకుండా పత్తిని అమ్ముకోవాలని రైతులను కోరారు. రైతులు ఎటువంటి ఫిర్యాదులు చేసినా మార్కెటింగ్ శాఖ సత్వరమే స్పందించి పరిష్కారం దిశగా చర్యలు తీసుకోవాలని సూచించారు.

గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందాలి

- గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ
- అధికారులు, కళాకారులు, రచయితలతో సమావేశం

టీ మీడియా, అక్టోబరు 25,కొత్తగూడెం : అభివృద్ధి ఫలాలు సమాజంలోని ప్రతి ఒక్కరికి అందాలని, ముఖ్యంగా మారుమూల ప్రాంతాల్లో ఉన్న నిరుపేద గిరిజనులకు అందేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ కోరారు. శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయంలో జిల్లా అధికారులు, కళాకారులు, రచయితలు, ప్రముఖులతో నిర్వహించిన ముఖాముఖీలో పాల్గొన్నారు. అంతకు ముందు వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ను సందర్శించారు. అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ జిల్లా ప్రాముఖ్యతను, సంస్కృతి, సంప్రదాయాలను,

మిగతా 4లో

హైదరాబాద్ చేరుకున్న మంత్రుల బృందం

టీ మీడియా,అక్టోబర్ 25,హైదరాబాద్ బ్యూరో : దక్షిణ కొరియాలోని సియోల్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ మంత్రుల బృందం శుక్రవారం ఉదయం హైదరాబాద్కు చేరుకుంది. నగరంలోని మూసీ నదికి పునరుజ్జీవం కోసం రాష్ట్ర మంత్రుల బృందం సియోల్లోని నదుల అభివృద్ధిని అధ్యయనం చేసేందుకు ఆ దేశంలో పర్యటించిన విషయం తెలిసిందే.

మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ రెడ్డిలతో కూడిన బృందం పర్యటన ముగించుకుని తాజాగా నగరానికి చేరుకుంది. ఢిల్లీ నుంచి శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకున్న పొంగులేటి, పొన్నం, ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డి, మేయర్ విజయలక్ష్మి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలే యదయ్యల బృందానికి గ్రంథాలయ సంస్థ చెర్మన్ మధుసుదన్ రెడ్డి, మాజీ కార్పోరేషన్ చెర్మన్ రవిలతో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు.

అర్హత పేరుతో సర్కారు మెలిక

- 8 లక్షల మందికి ఉచిత గ్యాస్‌పథకానికే
- తెల్లరంగు రేషన్‌కార్డు, ఆధార్ కార్డు తప్పని సరి

టీ మీడియా, అక్టోబరు 25,అమరావతి బ్యూరో : ప్రతి ఇంటికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు ఇస్తామని కూటమి పార్టీలు సూపర్ సిక్స్‌లో భాగంగా ఎన్నికల హామీ ఇచ్చి నేడు అర్హులైన వారికేనంటూ 8లక్షల మందికి ఉచిత గ్యాస్ ఇవ్వకుండా దాటవేసేందుకు రంగం సిద్ధం చేసింది. దీపావళికి ఉచిత సిలిండర్ అందుతుందనే ఆశతో ఉన్న మహిళలకు ఆంక్షలు అడ్డంకిగా మారాయి. రాష్ట్ర వ్యాప్తంగా 1.55 కోట్ల గ్యాస్ కనెక్షన్లు ఉండగా, తెల్లరంగు రేషన్ కార్డులేమో 1.47 కోట్లు మాత్రమే ఉ న్నాయి. ప్రభుత్వం ఉచిత గ్యాస్ సంపిణీకి ఎల్‌పిజి కనెక్షన్, తెల్లరేషన్‌కార్డు, ఆధార్ కార్డు ఉన్న వారే ఈ పథకానికి అర్హులని ప్రకటించింది. ఫలితంగా తెల్లకార్డు లేని వారికి ఉచిత గ్యాస్ అందదని ప్రభుత్వం స్పష్టం చేసింది. తెల్లరంగు రేషన్ కార్డు లేని వారిలో పేద వారు లేరంటా అదీ లేదు. ఇందులో వేలాది మంది నిరుపేదలు, రోజు వారీ కూలీలు కూడాఉన్నారు. ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత కొత్త రేషన్ కార్డులు మంజూరు చేయలేదు. గత ప్రభుత్వంలో ఎన్నికలకు ముందు కొంతమందికి రేషన్ కార్డులు మంజూరు చేసినా అనేక ఉమ్మడి కుటుంబాల్లో కార్డులు విడగొట్టక పోవడంతో అటువంటి కుటుంబాలకు చెందిన వారు ప్రభుత్వ నిబంధనలతో ఉచిత గ్యాస్ పొందే అవకాశం కోల్పోయినట్లేనని భావన ప్రజల్లో వ్యక్తమవుతోంది.

29నుంచి ఉచిత గ్యాస్ బుకింగ్

ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు మహిళల భద్రతను దృష్టిలో ఉంచుకుని కూటమి ప్రభుత్వం ఈనెల 31న దీపావళి పండుగ కానుకగా ఉచిత గ్యాస్ పంపిణీ పథకాన్ని సిఎం చంద్రబాబు ప్రారంభిస్తారని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. ఈనెల 29 నుంచి గ్యాస్ బుకింగ్స్ ప్రారంభించడం జరుగుతుందన్నారు. సచివాలయంలో శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడారు. గ్యాస్ బుకింగ్ చేసుకోగానే ఎస్ఎంఎస్

మిగతా 4లో

స్టాక్ మార్కెట్ ధమాల్

-ఒకేరోజు 662 పాయింట్ల నష్టం

టీ మీడియా, అక్టోబరు 25,ముంబై: గత 5 రోజులుగా కంటిమీద కునుకులేకుండా చేస్తున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు ఇవాళ కూడా భారీ నష్టాలతో ముగిశాయి. విదేశీ పెట్టుబడులు తరలివెళ్తుండడం, అంతర్జాతీయంగా ముడిచమురు ధరలు పెరుగుతుండంతో మరోసారి స్టాక్ మార్కెట్లు కుదేలయ్యాయి. 662 పాయింట్ల నష్టంతో 79వేల 402 దగ్గర సెన్సెస్ ముగిస్తే.. 218 పాయింట్లు కోల్పోయి 24వేల 180 దగ్గర ముగిసింది నిఫ్టీ. దీంతో ఒక్కరోజులో సుమారు 7 లక్షల కోట్ల సంపద ఆవిరయ్యింది. అయితే వరుసగా స్టాక్ మార్కెట్లు కుప్పకూలడంతో స్టాక్ హెూల్డర్స్ అందోళన చెందుతున్నారు.స్టాక్ మార్కెట్‌లో అంతా నిరాశా వాతావరణం నెలకొంది. అక్టోబర్ నెల భారత స్టాక్ మార్కెట్‌కు చాలా ప్రతికూలంగా మారింది. అది %ూఖ% బ్యాంకులు లేదా పెద్ద స్టాక్‌లు కావచ్చు, ప్రతి ఒక్కరూ ఘోరంగా దెబ్బతిన్నారు. నేటి సెషన్ భారతీయ స్టాక్ మార్కెట్‌కు బ్లాక్ ఫ్రైడేగా మారింది. కన్స్యూమర్ డ్యూరబుల్స్, బ్యాంకింగ్, ఆటో రంగాలలో భారీ అమ్మకాల కారణంగా, వారం చివరి ట్రేడింగ్ సెషన్‌లో మార్కెట్ భారీ క్షీణతతో ముగిసింది. సెన్సెక్స్ 80,000 దిగువకు పడిపోయింది, మిడ్‌క్యాప్ స్టాక్స్, స్మాల్ క్యాప్ స్టాక్స్ కూడా పడిపోయాయి. నేటి సెషన్‌లో ఇన్వెస్టర్లు సుమారు రూ.7 లక్షల కోట్ల సంపద నష్టపోయారు. మార్కెట్ ముగియగానే సెన్సెక్స్ 663 పాయింట్లు పతనమై 79,402 వద్ద, నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ నిఫ్టీ 218 పాయింట్లు పతనమై 24,180 పాయింట్ల వద్ద ముగిశాయి.నేటి ట్రేడింగ్‌లో 30 సెన్సెక్స్ స్టాక్స్‌లో 10 లాభాలతో ముగియగా, 20 క్షీణించాయి. ఇండస్‌ఇండ్ బ్యాంక్ స్టాక్‌లో అతిపెద్ద పతనం కనిపించింది. ఇది పేలవమైన ఫలితాల కారణంగా 18.79 శాతం నష్టపోయింది. ఇది కాకుండా మహీంద్రా అండ్ మహీంద్రా 3.56 శాతం, ఎల్‌అండ్‌టి 3.01 శాతం, ఎన్‌పిటిసి 2.73 శాతం, అదానీ పోర్ట్స్ 2.33 శాతం, మారుతీ 2.14 శాతం చొప్పున నష్టపోయాయి. పెరుగుతున్న షేర్లలో ఐటీసీ 2.24 శాతం, యాక్సిస్ బ్యాంక్ 1.85 శాతం, హెచ్‌యూఎల్ 0.96 శాతం, సన్ ఫార్మా 0.53 శాతం, ఐసీఐసీఐ బ్యాంక్ 0.51 శాతం పెరుగుదలతో ముగిశాయి.శుక్రవారం స్టాక్ మార్కెట్‌లో భారీగా అమ్మకాలు జరగడంతో ఇన్వెస్టర్లు భారీగా నష్టపోయారు. బిఎస్ఇలో లిస్టయిన స్టాక్‌ల మార్కెట్ క్యాప్ గత సెషన్‌లో రూ.444 లక్షల కోట్లకు చేరువగా ఉన్న రూ.437.76 లక్షల కోట్ల వద్ద ముగిసింది. అంటే నేటి సెషన్‌లో ఇన్వెస్టర్లు రూ.6 లక్షల కోట్లకు పైగా నష్టపోయారు. బ్యాంకింగ్, కన్స్యూమర్ డ్యూరబుల్స్, ఆటో, ఆయిల్ అండ్ గ్యాస్ ఎనర్జీ, మీడియా, మెటల్స్ రంగాల షేర్లలో అతిపెద్ద క్షీణత కనిపించింది. ఫార్మా, ఎఫ్ఎస్‌సీజీ రంగాల షేర్లు మాత్రమే లాభాలతో ముగిశాయి. నిఫ్టీ మిడ్‌క్యాప్ ఇండెక్స్ 1071 పాయింట్ల పతనంతో, స్మాల్ క్యాప్ ఇండెక్స్ 401 పాయింట్ల పతనంతో ముగిశాయి.

విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం బాధ్యత

- మంత్రి దుద్దిల్ల శ్రీధర్

టీ మీడియా, అక్టోబరు 25,మహబూబ్ నగర్: రాష్ట్రంలో గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో విద్యావ్యవస్థ పూర్తిగా నిర్లక్ష్యానికి గురైందని, కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో విద్యాప్రమాణాలను పెంచడమే లక్ష్యంగా పెట్టుకుని విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వ బాధ్యత అనే విధంగా ముందుకు సాగుతున్నామని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు అన్నారు.ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో మంత్రి శ్రీధర్ బాబు వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ముందుగా ప్రభుత్వ బాలికల ఐటీ కళాశాల ప్రాంగణంలో రూ 9.48 కోట్లతో నూతనంగా నిర్మిస్తున్న సమీకృత బాటుర, బాలికల అదునాతన సాంకేతిక కేంద్ర భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ%ూ%ఐటీఐలను అప్ గ్రేడ్ చేయాలనే ఉద్దేశంతో రాష్ట్రంలో 65 ఐటీఐ కళాశాలలు టాటాకన్సెల్టెన్స్ భాగస్వామ్యంతో ఐటీసీ సెంటర్లుగా మారుస్తున్నట్లు తెలిపారు. జిల్లా కేంద్రంలో బాలికల కళాశాలను ఏటీసీగా మార్చామని, త్వరలో బాలుర కళాశాలను కూడా ఏటీసీగా ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఏటీసీ సెంటర్లో సాంకేతిక అడ్వాన్స్ ఆరు కోర్సుల్లో శిక్షణ ఉంటుందని, శిక్షణ పూర్తయిన తర్వాత ఉద్యోగవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు. విద్యార్థుల్లో పోటితత్వాన్ని, నైపుణ్యాన్ని పెంచే కార్యక్రమాలు చేపడుతామని అన్నారు. అదే విధంగా టాస్క్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నామని, త్వరలో జిల్లా కేంద్రంలో టాస్క్ సెంటర్ ను ప్రారంభించుకుంటామని అన్నారు.రాష్ట్రంలో ఆర్థికపరిస్థితి అంతంతమాత్రంగా ఉన్నా%ూ% సంక్షేమ పథకాలు కొనసాగిస్తున్నామని

మిగతా 4లో

పవర్‌లూమ్స్ పై మళ్లీ విజిలెన్స్ దాడులు

టీ మీడియా, అక్టోబరు 25, గంగాధర: పనులు లేక పవర్‌లూమ్స్ వస్త్ర పరిశ్రమ సంక్షోభంలో ఉండగా, ఉన్న ఉపాధిని దెబ్బతీసేలా చేనేత జౌళిశాఖ విజిలెన్స్ అధికారులు చేపట్టిన దాడులు కార్మికులను కలవరపెడుతున్నాయి. కరీంనగర్ జిల్లా గంగాధర మండలం గర్శకుర్తి గ్రామం పవర్‌లూమ్స్ వస్త్ర పరిశ్రమకు నిలయంగా కార్మిక క్షేత్రంగా భాసిల్లుతోంది. సిరిసిల్ల వస్త్ర పరిశ్రమ తర్వాత స్థానంలో వేళ్లూనుకుని ఉన్న పవర్‌లూమ్స్‌లో 11 నెలలుగా వస్త్రోత్పత్తులు నిలిచిపోయి యజమానులు, ఆసాములు, కార్మికులు ఆవేదనలో మునిగారు. పనులు లేక పస్తులుండలేక నెలరోజులుగా కలర్ చీరల ఉత్పత్తిని ప్రారంభించారు. ప్రస్తుతం ఉత్పత్తి చేసే చీరలకు మార్కెట్‌లో డిమాండ్ లేకున్నా ఒడిదుడుకుల మధ్య అమ్మకాలు చేస్తూ పవర్‌లూమ్స్ కార్మికులు పొట్టపోసుకునే ప్రయత్నం ముమ్మరం చేశారు. ఈ తరుణంలోనే చేనేత జౌళిశాఖ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులకు దిగారు. మంగళవారం జిల్లా చేనేత జౌళిశాఖ అధికారులతో కలిసి వచ్చిన చెన్నైకి చెందిన విజిలెన్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు గర్శకుర్తి గ్రామంలోని సాంచెలపై దాడులు చేశారు. గ్రామానికి చెందిన వావిలాల లక్ష్మణ్, శ్రీశైలం అనే ఆసాముల ఇండ్లలో ఉన్న సాంచెలపై కలర్ చీరలు నడుస్తున్నాయంటూ నడిచే సాంచెలను ఆపేసి చీరలను కోసేశారు. నేతన్న కుటుంబం ఎంత బతిమిలాడినా పట్టించుకోని అధికారులు సంబంధిత నేతకార్మికుడు వావిలాల శ్రీశైలంపై కేసు నమోదు చేశారు. దాంతో భయాందోళనకు గురైన పవర్‌లూమ్స్ యజమానులు, ఆసాములు, కార్మికులు ఊరిలో ఉన్న సాంచెలను నడపడం బంద్ చేశారు. ఓ వైపు బతుకమ్మ చీరల ఆర్డర్లు నిలిచిపోయి ఆవేదనలో మునిగి ఉంటే.. మరో వైపు విజిలెన్స్ అధికారులు దాడులకు దిగడంతో భయాందోళన చెందుతున్నారు. ఇదేంటని అడిగేందుకు అందుబాటులో సంబంధిత అధికారులు లేకపోగా, దాడులు, కేసుల భయంతో చేసేది లేక కార్మికులు సాంచెలను నిలిపివేశారు. చేనేత జౌళిశాఖ రీజినల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్ టి.మనోహరన్, అసిస్టెంట్ డైరెక్టర్ కె.మంజునాథ్‌తోపాటు జిల్లా జౌళిశాఖ అధికారులు ఈ దాడుల్లో పాల్గొన్నారు. ప్రభుత్వం గుడ్డ ఉత్పత్తికి ఆర్డర్లు కల్పించకపోగా, తాము ఉత్పత్తి చేసే కలర్ చీరల తయారీపై విజిలెన్స్ అధికారులు దాడులకు దిగడం వల్ల బతుకుదెరువు దెబ్బతిని పస్తులుండే పరిస్థితి ఏర్పడిందని వస్త్ర వ్యాపారులు, కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. బతుకు దెరువు కోసం కలర్ చీరలను నెల రోజులుగా సాంచలపై నడిపిస్తుంటే ఇదేదో చేయరాని తప్పంటూ చేనేత జౌళిశాఖ అధికారులు పవర్‌లూమ్స్‌పై దాడులు చేస్తూ నేతల్లో భయోత్పాతం సృష్టించడం ఎంత వరకు సబబని నేతన్నలు ప్రశ్నిస్తున్నారు. గ్రామంలో నూటికి 95 శాతం మంది వస్త్ర వ్యాపారం, వస్త్రోత్పత్తిపై ఆధారపడి జీవించే చాలామందిఉన్నారు.

జాయింట్ కలెక్టర్ ను కలిసిన అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు

టీ మీడియా, అక్టోబరు 25, వనపర్తి బ్యూరో : పెద్దపల్లి జిల్లా జాయింట్ కలెక్టర్ లక్ష్మీనారాయణ బదిలీపై గద్వాల జాయింట్ కలెక్టర్ గా (రెవెన్యూ) చార్జ్ తీసుకోవడంతో మర్యాదపూర్వకంగా కలిసిన గద్వాల, వనపర్తి అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు.

వారం రోజుల క్రితం గద్వాలలో జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) గా పదవి బాధ్యతలు చేపట్టిన వనపర్తి నియోజకవర్గ వాసి లక్ష్మీనారాయణ ను గద్వాల, వనపర్తి జిల్లా అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వారికి పూలబొకె ఇచ్చి శాలువాతో సత్కరించడం జరిగింది. అంతేకాక కొత్తకోట వాస్తవ్యులు శివ యాదవ్ ఇరిగేషన్ కార్యాలయంలో ఏఈ గా పదవి తెచ్చుకొని గద్వాలలో జాయిన్ అయినందున అతనికి జెయింట్ కలెక్టర్ ద్వారా సన్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్ మాట్లాడుతూ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా అఖిలపక్ష ఐక్యవేదిక ఏర్పాటు చేసి విద్యార్థులను ఉన్నత పదవిలలో ఆసీనులైన అధికారులకు సత్కరించడం ఓనవాయితీ అని, అది కూడా వనపర్తి నియోజకవర్గ వాస్తవ్యులైన లక్ష్మీనారాయణ జాయింట్ కలెక్టర్ గా గద్వాలలో జాయిన్ కావడం సంతోషకరమని అలాగే కొత్తకోట వాస్తవ్యులు శివ యాదవ్ కూడా ఏఈ ఉద్యోగం తెచ్చుకుని గద్వాలలో జాయిన్ అయిన సందర్భంగా ఈ సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో గద్వాల ఆర్డిఓ , ఐక్యవేదిక ఉమ్మడి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్,బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గంజిపేట రాజు, వనపర్తి కాంగ్రెస్ నాయకులు వెంకటేష్, టిడిపి రాష్ట్ర నాయకులు కొత్తగూళ్ల శంకర్, బీసీ నాయకులు గౌనికాని యాదయ్య, గద్వాల నాయకులు వెంకటేష్,అకేపోగు రాజు,ప్రవీణ్ కుమార్, రేకులపల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వములో రైతు హరిగోస

బిఆర్ఎస్ జిల్లా అధికార ప్రతినిధివాకిటిశ్రీధర్

టీ మీడియా, అక్టోబరు 25, వనపర్తి బ్యూరో :

తెలంగాణ రాష్ట్ర సాధకులు, రైతు పక్షపాతి కె.సి.ఆర్ హయాములో వ్యవసాయం పండుగ రైతే రాజుగా నిలబడ్డాడు.కాంగ్రెస్ ప్రభుత్వములో రైతులు హరిగోస పడుతున్నారని వాకిటి.శ్రీధర్ జిల్లా అధికార ప్రతినిధి అన్నారు. నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో రైతాంగ ప్రజా నిరసన సదస్సు సన్నాహక సమావేశం శ్రీరంగాపూర్ మండల కేంద్రంలో జరిగింది. ఇట్టి సమావేశములో ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా అధికార ప్రతినిధి వాకిటి శ్రీధర్ మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన హామీలు రెండులక్షల రుణ మాఫీ ,రైతు భరోసా , రైతు భీమా , నిరుద్యోగ భృతి,కళ్యాణ లక్ష్మితో పాటు తొలము బంగారం , ప్రతి మహిళకు 2500/- , జాబ్ క్యాలండర్ ఎగ్గొట్టిన ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు క్షమాపణ చెప్పి గద్దె దిగాలని తలపెట్టిన రైతాంగ ప్రజా నిరసన సదస్సులో మాజీ మంత్రి టి. హరీష్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొంటున్న సభను విజయవంతం చేయాలని వాకిటి.శ్రీధర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెండం.కురుమూర్తి, మండల పార్టీ అధ్యక్షులు వెంకటస్వామి, గౌడ్ నాయక్, సుదర్శన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తల్లి పేరు పై మొక్కలు నాటాలి

టీ మీడియా, అక్టోబరు 25, వనపర్తి బ్యూరో :

వనపర్తి జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల బాలుర లో మై భారత్ , నిస్వార్థ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో' తల్లి పేరుపై ఒక మొక్క నాటండి ' కార్యక్రమంలో కళాశాల ఆవరణలో మొక్కలు నాటడం జరిగింది. విద్యార్థులకు డైరీలు. పెన్నులు. క్యాప్ లు పంచడం జరిగింది.

ఈ సందర్భంగా యువతి. యువకులు మై భారత్ వాలంటరీ గా పేర్లు నమోదు చేసుకోవాలని వాటి ద్వారా యువతి, యువకులకు కెరీర్ పరంగా అవకాశాలు కల్పిస్తూ అనుభవం ఒకరితో ఒకరికి నెట్ వర్కింగ్ నైపుణ్యాలు అభివృద్ధి చేస్తూ వికసిత్ భారత్ ఏర్పాట్లు చేయడంలో తమ వంతు సహకరించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల లెక్చరర్స్, విద్యార్థులు, నిస్వార్థ ఆర్గనైజేషన్ సభ్యులు పాల్గొన్నారు.

అమలు కానీ హామీలు కాంగ్రెస్‌వి

టీ మీడియా,అక్టోబర్ 25, వనపర్తి బ్యూరో

:వనపర్తి జిల్లా కేంద్రంలో అక్టోబర్ 29 రోజు నిరంజన్ రెడ్డి ఆధ్వర్యములో నిర్వహించబోయే రైతాంగ ప్రజా నిరసన సదస్సు విజయవంతం చేయాలని నందిమల్లగడ్డ 3,4,5వార్డులో బి.ఆర్.ఎస్ నాయకులు పర్యటించి మద్దతు కోరగా రైతుల నుండి ప్రజల నుండి అనూహ్య స్పందన కనిపించింది.

ఈ సందర్భంగా గ్రంథాలయ సంస్థ ఛైర్మెన్ బి.లక్ష్మయ్య, జిల్లా అధ్యక్షులు గట్టు యాదవ్ , పట్టణ అధ్యక్షులు పి రమేష్ గౌడ్ మాట్లాడుతూ

అమలు కానీ హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందని ముఖ్యంగా దేశానికి అన్నం పెట్టే రైతన్న నడ్డి విరిచి వారిని హరిగోస పెడుతుందని వారి బాధలు చూసి చలించిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి రైతాంగ ప్రజా నిరసన సదస్సు ఏర్పాటు చేశారు. అని అన్ని వర్గాల ప్రజలు తమ మద్దతు తెలిపి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని బహిరంగ క్షమాపణ చెప్పి గద్దెదిగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గంధం.పరంజ్యోతి, వార్డ్ అధ్యక్షులు నిరంజన్, బాలస్వామి,రాంచందర్ నందిమల్ల.రవి,నాయకులు బండారు. కృష్ణ, కంచే.రవి,గులాం ఖాదర్ ఖాన్,ఇమ్రాన్, ఉంగ్లమ్. తిరుమల్ల,నీలస్వామి, సూర్యవంశపు.గిరి,స్టార్.రహీమ్, డాక్టర్ .డ్యానియాల్, ఎం.బాలరాజు సిరిగిరి. మన్నెం, గంధం.విజయ్, ఎర్ర.శ్రీను, గోర్ల. ప్రేమ్ కుమార్, జోహెబ్బ్ హుస్సేన్, ముని కుమార్, పాషా, చంద్రయ్య పాల్గొన్నారు.

సీఎం రేవంత్ సవాల్‌ను స్వీకరిస్తున్నాం

-మూసీ గురించి రేవంత్‌కు.. ఏం తెలుసు?

- లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదు

కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్

టీ మీడియా, అక్టోబరు 25,హైదరాబాద్ :అసలు మూసీ పరివాహక ప్రాంతం గురించి ముఖ్యమంత్రికి ఏం తెలుసని కేంద్ర బొగ్గు గనుల శాఖ కిషన్ రెడ్డి అన్నారు. శుక్రవారం ఇందిరా పార్క్‌లోని ధర్నా చౌక్ ప్రాంతంలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అధ్యక్షతన బీజేపీ నాయకులు, కార్యకర్తలు బాధితులతో కలిసి ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్ల నుంచి ఇక్కడ పేదలకు ప్రభుత్వాలే ఓటరు కార్డులిచ్చాయని, రోడ్లు, కరెంట్ లాంటి మౌలిక సదుపాయాలు కల్పించాయని, ఇప్పుడు ఉన్నట్లుండి వాళ్ల ఇళ్లు కూల్చేస్తామనడం అన్యాయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

సీఎం సవాలు స్వీకరిస్తాం

సీఎం సవాలు స్వీకరించడానికి మేము సిద్ధంగా ఉన్నామని, మూసీ ప్రజల ఇళ్లను కాపాడడం కోసం నదీ పరివాహక ప్రాంతంలో ఉండటానికైనా తాము సిద్ధమేనని కిషన్ రెడ్డి అన్నారు. పేదల ఇళ్లు కూల్చేస్తే చంచల్‌గూడ జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. మూసీ సుందరీకరణ ముఖ్యమా? కాలనీలకు రోడ్లు

ముఖ్యమా? గ్రేటర్ మున్సిపాలిటీకి, వాటర్ బోర్డుకు, వీధి లైట్ల కోసం నిధులు లేవు గానీ, లక్షా 50 వేల కోట్లు అప్పు తెచ్చి మూసీ సుందరీకరణ అవసరమా..? అని ప్రశ్నించారు. మూసీ పరివాహకంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయాలు, బస్టాండ్, మెట్రో స్టేషన్ పరిస్థితి ఏంటి..? మూసీ పక్కన ఏళ్లుగా ఉన్న దేవాలయాలను కూల్చే దమ్ముందా..? పేదలపై ప్రతాపం ఎందుకు చూపిస్తున్నారు? అని కిషన్ రెడ్డి నిలదీశారు.

బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదు

బీజేపీకి లాఠీ దెబ్బలు, జైలు శిక్షలు కొత్తేం కాదని, పేదల కోసం ఎంతవరకైనా పోరాడతామని, అవసరమైతే రాష్ట్రాన్ని దిగ్బంధిస్తామని కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మూసీ సుందరీకరణకు లక్షన్నర కోట్లు ఎందుకని బండి సంజయ్ ప్రశ్నించారు. మోడీ సబర్మతి రివర్ ఫ్రంట్‌ని రూ.7 వేల కోట్లలో కట్టారని, వేల కిలోమీటర్ల పరిధిలో నిర్వహిస్తున్న నమామి గంగే ప్రాజెక్ట్ కు కేవలం రూ.40 వేల కోట్లేనని, కానీ మూసీకి మాత్రం దేశంలోనే అత్యధికంగా నిధులు ఖర్చుచేయడం ఏంటని నిలదీశారు. బీఆర్ఎస్ ఏక్ నిరంజన్ పార్టీ అని అంతా ఒక్కడిగా నడిచిందని, . కాంగ్రెస్ లో అందరూ ముఖ్యమంత్రులే అని, ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు మీడియా ముందు మాట్లాడుతున్నారని అన్నారు. అందుకే కాంగ్రెస్ పెద్ద డ్రామా కంపెనీలా తయారైంది అంటూ బండి సంజయ్ విమర్శించారు.

మూసీ బాధితులకు అండగా%

%మూసీ బాధితులకు అండగా, వారి పక్షాన పోరాడటానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి నాయకత్వంలో ముందడుగు వేస్తున్నామని ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. మూడు నెలలుగా రాష్ట్ర వ్యాప్తంగా హైడ్రా కూల్చివేతలు, మూసీ కూల్చివేతలతో పేదలకు కంటి మీద కునుకు లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఎక్కడ చూసినా పేదల కన్నీళ్లతో రాష్ట్రం కకావికలమవుతోందన్నారు. అందుకే బాధితులందరికీ బీజేపీ తరపున ప్రతి నాయకుడూ పోరాటానికి సిద్ధమయ్యామని తెలిపారు.

బ్రహ్మోత్సవాల సందర్భంగా డిపిఓ సమీక్ష

టీ మీడియా, అక్టోబర్ 25 ,చిన్నచింతకుంట

:చిన్నచింతకుంట మండలం అమ్మాపూర్ సమీపంలో వెలసిన శ్రీశ్రీశ్రీ కురుమూర్తి స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా డిపిఓ గారి సమీక్షా సమావేశం జరిగింది. సమీక్ష సమావేశంలో పంచాయతీరాజ్ శాఖ శానిటేషన్ విషయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, జాతరలో కార్యదర్శులు విధి నిర్వహణ ఎలా చేయాలో అనే దానిపై అవగాహన కల్పించారు. పంచాయతీరాజ్ శాఖ కార్యదర్శులు దేవస్థానానికి పూర్తిస్థాయిలో సహకారం అందించి ఈ జాతరను జయప్రదం చేయాలని, ఈ సమీక్ష సమావేశంలో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి మదనేశ్వర్ రెడ్డి, దేవస్థాన చైర్మన్ గోవర్ధన్ రెడ్డి, మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఎంపీడీవో డిఎల్పిఓ మరియు పంచాయతీ శాఖ కార్యదర్శులు పాల్గొన్నారు.

పురుగు లమందు దుకాణా ల్లో తనిఖీలు

టీ మీడియా, అక్టోబర్ 25, పెద్ద దోర్నాల :

పెద్దదోర్నాల .మండలం లోని పురుగు మందుల దుకాణాలను అంతర్గత తనిఖీ బృందం అధికారి . అయినా కే . బాలాజీ నాయక్, సహాయ వ్యవసాయ సంచాలకులు, మండల వ్యవసాయ అధికారి డి. జవహర్ లాల్ నాయక్ పురుగు మందుల దుకాణాలను తనిఖీ చేయడము జరిగింది. ఈ తనిఖీ లో దుకాణల స్టాక్ రిజిస్టర్స్, బిల్ బుక్స్,ధరల పట్టిక లను పరిశీలించి, అనుమతి ఉన్న కంపెనీ పురుగు మందుల నే రైతులను విక్రవించాలని, తప్పనిసరిగా రైతులకు బిల్లులు ఇవ్వాలని, అనుమతి లేని పురుగు మందులను రైతులకు అమ్మినట్లయితే చట్ట పరమైన చెర్యలు తీసుకుంటామని దుకాణదారులకు హెచ్చరించారు.అలాగే ఎప్పటికప్పుడు రిజిస్టర్స్ రాయాలని తెలిపారు.

విద్యార్థులకుదుప్పట్లు, ప్లేట్లు

వాటర్ బాటిల్స్ పంపిణీ

టీ మీడియా,అక్టోబర్ 25,పెద్ద దోర్నాల

:దోర్నాల పరిధిలోని కొత్తూరు, తిమ్మాపురం గ్రామాలలోనిమండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో మండల విద్యాశాఖ అధికారి మస్తాన్ నాయక్ అధ్యక్షతన సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు షేక్షావలి తన సొంత నిధులు 40 వేల రూపాయలు వెచ్చించి పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 100మంది విద్యార్థిని విద్యార్థులకు దుప్పట్లు,ప్లేట్లు, టూత్ బ్రష్ లు, వాటర్ బాటిల్స్ పంపిణీ చేశారు, ఈ క్రమంలో మండల విద్యాశాఖ అధికారి బి. మస్తాన్ నాయక్ మాట్లాడుతూ సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ అధ్యక్షులు ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు తమవంతుగా తమ సొంత నిధులు విచ్చించి సహాయ సహకారాలు అందించడం హర్షనీయమన్నారు, అదేవిధంగా ప్రజలందరూ కూడా తమ వంతు సహాయ సహకారాలు అందిస్తే పేద విద్యార్థిని విద్యార్థులు ఉన్నత విద్యను అభ్యసించి భావి భారత పౌరులుగా అత్యున్నత శిఖరాలను అధిరోహించడానికి దోహదపడతాయన్నారు, అనంతరం విద్యార్థులకు మంచి భోజన సదుపాయం ఏర్పాటు చేశారు, ఈ కార్యక్రమంలోఎంఈఓ బి మస్తాన్ నాయక్,పాఠశాల ఉపాధ్యాయులు కే. నతానియల్, రెహనా బేగం, రాము నాయక్ సేఫ్టీ డ్రైవర్స్ యూనియన్ సభ్యులు,భాష,దాసు,సర్దార్, విజయ్, ఇబ్రహీం, నారాయణ. తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే

టీ మీడియా, అక్టోబరు 25, దేవరకద్ర:

దేవరకద్ర మండలం జానంపేట్, కొమ్మిరెడ్డి పల్లి గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. అనంతరం ఎమ్మెల్యే జియంఆర్ మాట్లాడుతూ..రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లోనే డబ్బులు వారి ఖాతాల్లో పడతాయని ఎమ్మెల్యే జియంఆర్ అన్నారు, ధాన్యం సేకరణ ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. గతంలో పంటను కల్లలలో పెట్టుకుని కొనుగోలు కేంద్రాల కోసం ఎదురుచూసే వారిని, తమ ప్రభుత్వం 15 రోజులు ముందుగానే కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని, ఇది రైతులపై కాంగ్రెస్ పార్టీకి ఉన్న చిత్తశుద్ధి అని పేర్కొన్నారు.ధాన్యం తూకాల్లో మోసాలకు తావు లేదని స్పష్టం చేశారు. తాలు, తరుగు పేరిట ఎలాంటి కటింగులు ఉండవని పేర్కొన్నారు, రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ప్రతిష్టాత్మకంగా ఈ సీజన్ నుండి సన్న రకం ధాన్యంపై రూ. 500 బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు, గ్రేడ్.ఏ ధాన్యానికి క్వింటాలుకు 2320 మద్దతు ధర, సాధారణ రకానికి 2300 రూపాయలు గా ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించిందని అన్నారు, గతంలో తరుగు పేరిట ఐదు కిలోలు బిఆర్ఎస్ ప్రభుత్వం రైతుల వద్ద దోచుకుందని విమర్శించారు. రైతులకు కొనుగోలు కేంద్రాలలో ఇబ్బందులు కలగకుండా చూడాలని, ఎక్కడైనా అధికారులు, సిబ్బంది తప్పిదంతో రైతులు ఇబ్బందులు పడినా, బిల్లుల చెల్లింపులో జాప్యం చేసినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

బాజుల్లాయిగూడెంలో మద్దెల నర్సయ్య వర్ధంతి

టీ మీడియా, అక్టోబర్ 25,కారేపల్లి :

కారేపల్లి మండలంలో బాజుమల్లాయిగూడెంలో శుక్రవారం సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు అమరజీవి మద్దెల నర్సయ్య 19వ వర్ధంతిని నిర్వహించారు. నర్సయ్య స్తూపం వద్ద పూలమాలలు వేసి నాయకులు నివాళ్లు అర్పించారు. ఈసందర్భంగా వల్లేబోయిన కొండలరావు అధ్యక్షతన జరిగిన వర్ధంతి సభలో సీనియర్ నాయకులు మన్నెం బ్రహ్మయ్య మాట్లాడుతూ అనేక నిర్బంధాలను, కేసులను ఎదుర్కొన్ని పోరాటాలు నేర్పిన మద్దెల నర్సయ్య ఆదర్శ జీవి అని కొనియాడారు. పోడు పోరాటంలో కీలక పాత్రపోషించి పోడుపై హక్కులు దక్కటానికి కారకుల్కెనారన్నారు. కేంద్ర రాష్ట్ర పాలకులు ప్రజలను మభ్యపుచ్చుతున్నాయన్నారు. ప్రజలను వంచిస్తున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాటలకు అమరుల స్ఫూర్తితో సన్నద్ధం అవుదామన్నారు. ఈకార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు యనమనగండ్ల రవి, గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్, నాయకులు రాచబంటి పుల్లయ్య, శేరు వెంకటేశ్వర్లు, భూక్య శ్రీను, మద్దెల నరసయ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం

టీ మీడియా, అక్టోబర్ 25,ఎండపెల్లి,

:వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో గుల్లకోట గ్రామంలో శుక్రవారం గీత కార్మికులకు ప్రభుత్వం ప్రతిష్టత్మాకంగా చేపట్టిన,కల్లు గీత కార్మికులకు కాటమయ రక్షణ కవచం కిట్లను, ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్వహాస్థాలతో సుమారు 100, మందికి పైగా కిట్లను గీత కార్మికులకు అందజేశారు.ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గీత కార్మికులకు కాటమయ రక్షణ కీట్లను పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని, కాటమయ కిట్ల వలన గీత కార్మికులకు రక్షణ కవచం లాగా పనిచేస్తుందాని గౌడన్నలకు ఇది చాల ఉపయోగాకారంగా ఉంటుందని.ప్రభుత్వం గీత కార్మికుల అభ్యున్నతికి కృషి చేస్తుందని,ఈత వనాలను పెంచడానికి గీత కార్మికులకు చెట్లను పంపిణీ చేయడం జరుగుతుందని,అర్హులైన ప్రతి గీత కార్మికుడికి కిట్లను అందేలా చూస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లొ ఎక్సైజ్ సీఐ మహేందర్ సింగ్,బీసీ సంక్షేమ అధికారి సాయిబాబా,ఎంపీఓ శ్రీనివాస్,గౌడ సంఘం అధ్యక్షులు గొల్లపల్లి సత్యం గౌడ్,మండల అధ్యక్షులు శైలందర్ రెడ్డి,బిసగోని సత్యం,అమరగొండ సత్యనారాయణ,బిసగోని అంజయ్య,సోగాల అశోక్,బుర్ర శ్రీనివాస్ పొన్నం వెంకటేష్,బట్టురామస్వామి, తదితరులుపాల్గొన్నారు.

కానిస్టేబుళ్ల భార్యల ఆందోళన

వెనక్కి తగ్గిన పోలీస్ శాఖ

టీ మీడియా, అక్టోబరు 25,హైదరాబాద్ :

బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబాల ఆందోళన నేపథ్యంలో పోలీస్ శాఖ కీలక నిర్ణయం తీసుకుంది.. గతంలో ఇచ్చిన సెలవుల రద్దు నిర్ణయాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించింది. దీనిపై కానిస్టేబుళ్ల కుటుంబాలతో చర్చలు జరిపేందుకు సిద్ధమని తెలిపింది. . ఈ మేరకు స్పెషల్ అదనపు డీజీపీ శుక్రవారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో సెలవుల విషయంలో తెలంగాణ బెటాలియన్ కానిస్టేబుళ్లకు ఊరట లభించింది.కాగా, తమ భర్తలను కూలీల కంటే హీనంగా చూస్తున్నారని . తెలంగాణ వ్యాప్తంగా గతకొన్ని రోజులుగా పోలీస్ కానిస్టేబుళ్ల భార్యలు ఆందోళనలు చేస్తున్నారు.. రాష్ట్రంలో ఒకే పోలీసు విధానం అమలు చేయాలని వారు డిమాండ్ చేస్తున్నారు. దీనిపై స్పందించిన పోలీస్ శాఖ బెటాలియన్ పోలీసుల సెలవుల రద్దు ఆదేశాలను వెనక్కి తీసుకుంది.ఇది ఇలా ఉంటే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు బెటాలియన్ కానిస్టేబుళ్లు 15 రోజులకు ఒకసారి సెలవుపై వెళ్లే అవకాశం ఉండేది. కానీ ఇటీవల కాంగ్రెస్ ప్రభుత్వం ఆ నిబంధనలను మార్చి కొత్త లీవ్ మాన్యువల్‌ను అమలు చేయాలని నిర్ణయించింది. ఈ మేరకు కొత్త జీవోను విడుదల చేసింది. దీని ప్రకారం ఇప్పటివరకు 15 రోజులకు ఒకసారి ఇంటికి వెళ్లిన కానిస్టేబుళ్లు.. ఇకపై 26 రోజులకు ఒకసారి ఇంటికి వెళ్లాల్సి వస్తుంది. ఈ మ్యాన్యువల్‌పై బెటాలియన్ కానిస్టేబుళ్ల కుటుంబసభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే పలు బెటాలియన్ల ముందు ధర్నా చేయగా.. ఇవాళ సెక్రటేరియట్ ముట్టడికి కూడా యత్నించారు. దీంతో దిగొచ్చిన పోలీస్ శాఖ ఆ జీవోను తాత్కాలికంగా నిలిపివేసింది.

ప్రాణ భయం ఉంది

రక్షణ కల్పించాలి

-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కి వినతి

టీ మీడియా, అక్టోబరు 25, వనపర్తి బ్యూరో : వనపర్తి పట్టణానికి చెందిన మారం సతీష్ తండ్రి మారం యాదగిరి ఇంటి దగ్గర ఉండగా వనపర్తి కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్, మణి కలెక్షన్ శశి, చైర్మెన్ పి. మహేష్, వైస్ చైర్మెన్ పాకనాటి కృష్ణ, కౌన్సిలర్లు బి. వెంకటేష్, నక్క రాములు, జంపన్న, శర్వంద, ఎల్.ఐ.సి కృష్ణ, చింటు నాయకులు తదితరులు వచ్చి గతములో మారం సతీష్ కు లక్కాకుల సతీష్ ల మధ్య రియల్ ఎస్టేట్ వ్యాపారం జరిగింది. అందుకు సంబంధించిన లావాదేవీలు గతంలోనే పెద్దల సమక్షంలో పలుమార్లు మాట్లాడుకోవడం జరిగింది అయిన గురువారం దౌర్జన్యంగా మారం సతీష్ ఇంటిపైకి వచ్చి అతని బుతులు తిడుతూ మా నాయకులు ఎల్. సతీస్ కి నీవు డబ్బులు ఇవ్వాలని తీవ్ర ఒత్తిడి చేశారు.పై విషయం కోర్టులో ఉన్నది అని అతను శాంతియుతంగా సమాధానం చెబుతున్న వినకుండా ఇప్పుడు మా కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలో ఉందని ఎల్. సతీష్ కి ఎటువంటి షరతులు లేకుండా డబ్బులు ఇవ్వాలని లేకపోతే నీ అంతు చూస్తాం అని బెదిరించారు.రెండు రోజుల్లో డబ్బులు ఇవ్వకపోతే నిన్ను కిడ్నాప్ చేసి నరాలు తీస్తామని భౌతికంగా అంతమొందిస్తామని బెదిరించారు. ఎల్. సతీష్ ఇతరులతో పోన్లో మాట్లాడుతూ నన్ను నా కుటుంబ సభ్యులను బౌతికంగా అంతమొందిస్తామని మారం సతీష్ ను మనఃశాంతి లేకుండా చేస్తామని, నీ వ్యాపార వ్యవహరాలను కూడా అధికారుల అండదండలతో నడవకుండా చేస్తామని బెదిరించారు.నీవు ఎవరితో చెప్పుకుంటావో చెప్పుకోమని బెదిరించారు. మీకు డబ్బులు వచ్చేది ఉంటే న్యాయపరంగా చూసుకోండి అని చెబుతున్నా అతని పై దౌర్జన్యం చేశారు. వీటి వల్ల అతనికి ప్రాణ భయం ఉంది కాబట్టి నాపై దయవుంచి విచారణ చేసి నాకు రక్షణ కల్పించాలని మారం సతీష్ ఎస్పై కి వినతి పత్రం అందజేశారు.

విద్యార్థిని సన్మానించిన మాజీ మంత్రి

టీ మీడియా, అక్టోబరు 25, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణం కే .డి .ఆర్ నగర్ 32 వ వార్డు కౌన్సిలర్ పెండెం నాగన్న యాదవ్ కూతురు పెండెం శ్రావణి ఈ సంవత్సరం ఎంబిబిఎస్ సీటు ప్రతిమా మెడికల్ కాలేజ్ కరీంనగర్ లో రావడం జరిగింది. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి తన ఇంటి దగ్గర స్వీట్స్ శాలువాతో అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గొర్రెల కాపరుల సంఘం అధ్యక్షులు పెండెం కురుమూర్తి యాదవ్ , జిల్లా పార్టీ అధ్యక్షులు గట్టు యాదవ్ , జిల్లా మీడియా కన్వీనర్ నందిమళ్ళ అశోక్, పెండేమ్ శ్రీనివాసులు యాదవ్ , జోహెబ్ హుసేన్, చిట్యాల రాము, మనోపాడు వెంకటయ్య ,మోహన్ , బొట్టు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఏమిటీ మీ ఏడుపు

మొదటిపేజీ తరువాయి

ప్రజల ఆలోచనను పట్టించుకోకుంటే వచ్చే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కు ప్రతిపక్ష హోదా కూడా దక్కదన్నారు.

సంస్కరణలు తెచ్చిందే కాంగ్రెస్ నేతలు

ఈ దేశంలో సంస్కరణలకు శ్రీకారం చుట్టిందే కాంగ్రెస్ నేతలని గుర్తు చేశారు రేవంత్.. నెహ్రూ నుంచి మొదలుకుంటే ఇందిరాగాంధీ, రాజీవ్ గాంధీ, పీవీ నర్సింహారావు, మన్మోహన్ సింగ్ వంటి అనేక మంది కాంగ్రెస్ ప్రధానులు ఈ దేశంలో అనేక సంస్కరణలు, విప్లవాలు తీసుకువచ్చారు. మరి మూడో సారి ప్రధాని అయిన నరేంద్రమోడీ ఈ దేశ ప్రజల కోసం విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని ప్రశ్నించారు. పార్టీలను చీల్చడం, భావోద్వేగాలతో రాజకీయాలు చేయడం తప్ప మీరు చేసిందేంటని బిజెపిని నిలదీశారు రేవంత్. ఈ దేశంలో ఉత్తర, దక్షిణ భారత దేశం అనే విభజన తేవడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలో ఉండగా నార్త్ వ్యక్తి ప్రధానిగా ఉండే సౌత్ వ్యక్తి రాష్ట్రపతిగా ఉండటం ఆనవాయితీగా ఉండేదన్నారు. కానీ ఆ నియమాన్ని మోడీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. విభజన రాజకీయాలతో దేశ ప్రజల మధ్య అనైక్యత తీసుకువస్తున్నది మోడీయే నంటూ ధ్వజమెత్తారు.

భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు

-తహశీల్దార్ రమాదేవి.

టీ మీడియా, అక్టోబర్ 25, మహానంది:

రీ సర్వేలో వచ్చిన భూ సమస్యల పరిష్కారం కోసమే గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ పి.రమాదేవి తెలిపారు. శుక్రవారం మహానంది మండలం మసీదుపురం గ్రామంలో గ్రామసభను టిడిపి నాయకులు, మండల యూనిట్ ఇన్చార్జి నరాల చంద్రమౌళీశ్వర రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ..గత ప్రభుత్వంలో నిర్వహించిన భూ రీ సర్వేలో లోపాలు ఉన్నట్టు ఈ ప్రభుత్వం గుర్తించి, వాటిని పరిష్కరించడానికి గ్రామసభలు నిర్వహించినట్లు తెలిపారు.ఈ గ్రామ సభల్లో వచ్చిన ఫిర్యాదులను పరిష్కరిస్తామన్నారు.ప్రతి సమస్యకి రసీదు కూడా ఇవ్వడం జరుగుతుందన్నారు. 6 గ్రామాల్లో రీ సర్వే నిర్వహించడం జరిగిందని, రైతులందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రీసర్వేలో వచ్చిన భూ సమస్యల వినతులను గ్రామసభలో స్వీకరించారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటీ తాహసిల్దార్ కామేశ్వర్ రెడ్డి, ఆర్ఐ సుబ్బారావు, వీఆర్వో మోహన్, టిడిపి నాయకులు ఒంటెద్దు ప్రతాప్ రెడ్డి, అధికారులు,సచివాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఆయిల్ ప్లేట్స్ గేటును దొంగిలించిన దుండగులు

- రైతు సంఘం అధ్యక్షుడు వెంకట్రాంరెడ్డి

టీ మీడియా, అక్టోబర్ 25, ఆత్మకూరు

:350 ఎకరాలకు నీరు అందించే ఎత్తిపోతల పథకం వనపర్తి జిల్లా ఆత్మకూరు మండలం గుంటిపల్లి గ్రామంలో డి6 కెనాల్ పక్కన ఉన్న గుంటీపల్లి ఎత్తిపోతల పథకం దగ్గర ఉన్న 100 కేవీ ట్రాన్స్ఫార్మర్ నిన్న సాయంత్రం వరకు ఉన్నది. కాల్వ కింద 350 ఆయకట్టుఉన్నది. దానిని అనివార్య కారణాలవల్ల రిపేర్ లో ఉన్న ట్రాన్స్ఫార్మర్ గురువారం రోజు వ్యక్తులు ట్రాన్స్ఫార్మర్ లోపల ఉన్న రాగి ప్లేట్లు ఇనుప గేటు మొత్తం దొంగిలించారు. ఈ విషయాన్ని శుక్రవారం రోజు ఉదయం గమనించగా పోయిన సామాను దొంగిలించబడిందని గుర్తించడం జరిగింది. కావున ఇట్టి ట్రాన్స్ఫర్ మ్ కు ఉన్న సామాన్లను దొంగిలించిన వ్యక్తులను పట్టుకొని శిక్షించాలి న్యాయం చేయిగలరని, ఇటి విషయంపై పోలీస్ స్టేషన్లో శ్రీనివాస్ రెడ్డి, మసన్న, బాల్ రెడ్డి శంకర్,మహేందర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి , రాములు, షేక్ మొహమ్మద్ శ్రీను ఫిర్యాదు చేయడం జరిగింది

విద్యార్థుల భవిష్యత్తు ప్రభుత్వం బాధ్యత

తెలిపారు. విద్యార్థుల్లో నైపుణ్యాన్ని పెంచడం కోసం యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పాలమూరు జిల్లా సీఎం రేవంత్ రెడ్డి జిల్లా కావడం వల్ల రానున్న రోజుల్లో ఇక్కడ స్కిల్ యూనివర్సిటీకి సంబంధించిన ఒక విభాగాన్ని ఇక్కడ కూడా ఏర్పాటు చేస్తామని తెలిపారు.అంతేకాక స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి ఆలోచన కోరిక మేరకు వచ్చే విద్యా సంవత్సరం నాటికి పాలమూరు యూనివర్సిటీలో నూతన ఆవిష్కరణలకు అనుగుణంగా సాంకేతికపరమైన ఇంకూబేషన్ సెంటర్ ఏర్పాటు చేయనున్నామని వెల్లడించారు. ఇక్కడ ఇంకుబేషన్ సెంటర్ ఏర్పాటుతో నూతన ఆవిష్కరణలకు అవకాశం ఏర్పడుతుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 10 నెలల్లోనే 50వేలు ఉద్యోగాలు కల్పించిందని, గత ప్రభుత్వ పాలనలో పదివేల ఉద్యోగాలు కూడా రాలేదని వివరించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ విజయేంద్ర బోయి, జిల్లా ఆడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ ఉబేదుల్లా కొత్వాల్ , మున్సిపల్ చైర్మన్ ఆనంద్, వైస్ చైర్మన్ షబ్బీర్, మార్కెట్ చైర్మన్ అనిత, వైస్ చైర్మన్ విజయకుమార్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ నర్సింహారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

గిరిజనులకు అభివృద్ధి ఫలాలు అందాలి

మొదటిపేజీ తరువాయి

వివిధ శాఖల ద్వారా అమలు చేస్తున్న ముఖ్యమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా గవర్నర్ కు వివరించారు.

సంక్షేమ కార్యక్రమాలపై ప్రశంస

అనంతరం రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ్ వర్మ మాట్లాడుతూ%ొ% భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల అమలు తీరు బాగుందని ప్రశంసించారు. ముఖ్యంగా 2021లో 73 శాతం ఉన్న రక్తహీనత 2024 నాటికి 21 శాతానికి తీసుకురావడం అభినందనీయమన్నారు. గిరిజన కుటుంబాల్లో రక్తహీనత నివారించేందుకు ఉపయోగపడుతుందని తెలిపారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో ఉన్న 481 గ్రామపంచాయతీలు బహిరంగ మలమూత్ర విసర్జన రహిత గ్రామాలుగా ప్రకటించడం సంతోషమన్నారు. ఇలాంటి కార్యక్రమాల్లో జిల్లాలోని అన్ని వర్గాల ప్రజలు, గిరిజన కుటుంబాలను భాగస్వామ్యం చేయాలని సూచించారు. జిల్లాలోని ప్రజలను దారిద్ర్య రేఖ నుంచి పైకి తీసుకువచ్చేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు, రచయితలు, కళాకారులను భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆదివాసీ గిరిజన మహిళలు తయారు చేసిన గిరిజన వంటకాలు చాలా బాగున్నాయని తెలిపారు.

మహిళా సాధికారతపై భవిష్యత్తు

%భవిష్యత్తు మహిళా సాధికారతపై ఆధారపడి ఉందని, ఈ విషయం తాను కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన స్టాల్స్ సందర్శన సందర్భంగా గుర్తించానని గవర్నర్ చెప్పారు. స్వయం శక్తితో ఉపాధి కల్పించుకొని విజయాలు సాధించిన మహిళల గురించి సమాజానికి తెలియజేయాలని కోరారు. మహిళల చేతుల్లో డబ్బు ఉన్నప్పుడు ఆర్థిక సాధికారత వస్తుందన్నారు. ప్రస్తుతం ఉన్న జీవన పరిస్థితుల మెరుగు కోసం కృషి చేయడం చాలా ముఖ్యమని అభిప్రాయపడ్డారు. జిల్లా వైద్య ఆరోగ్యం, విద్య రంగాలను పరిశీలిస్తే మెరుగైన స్థానంలో ఉన్నాయన్నారు. 2024లో పదో తరగతిలో గిరిజన విద్యార్థులు 92 శాతం ఉత్తీర్ణత సాధించడం అభినందనీయమన్నారు. 2047 నాటికి ఇండియా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించి వికసిత్ భారత్ కావాలని ఆయన ఆకాంక్షించారు. భద్రాచలం, పర్ణశాలలోని శ్రీ సీతారామచంద్ర స్వామి దేవాలయాలను పర్యాటకంగా అభివృద్ధి చేసుకొని ఉపాధి అవకాశాలు కల్పించుకోవచ్చన్నారు.

కొండ రెడ్ల గిరిజనులపై ప్రత్యేక శ్రద్ధ

గిరిజన గ్రామాల్లో నివసిస్తున్న కొండ రెడ్ల గిరిజనుల విషయంలో అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని గవర్నర్ సూచించారు. మారుమూల ప్రాంతాల్లో ఉన్న కమ్యూనిటీ హెల్త్ సెంటర్లను సక్రమంగా నడిచే విధంగా చూడాలన్నారు. ప్రతి గ్రామంలో స్వచ్ఛమైన తాగునీరు సరఫరా కావాలని చెప్పారు. ఈ సందర్భంగా జిల్లా యంత్రాంగం తరపున రాష్ట్ర గవర్నర్ విష్ణుదేవ్ వర్మను కవులు, రచయితలు శాలువా, జ్ఞాపికతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ సెక్రటరీ వెంకటేష్ శ్యామ్, జిల్లా అటవీ శాఖ అధికారి కృష్ణ గౌడ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, కొత్తగూడెం ఆర్డీఓ మధు, భద్రాచలం ఆర్డీఓ దామోదర్ రావు, జిల్లా అధికారులు



ఐటీడీఏ అధికారులు, కవులు, కళాకారులు తదితరులు పాల్గొన్నారు. జిల్లాకు వచ్చిన గవర్నర్ కు ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురామరెడ్డి, మహబూబాబాద్ పార్లమెంటు సభ్యులు బలరాం నాయక్, కొత్తగూడెం, భద్రాచలం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఐటీడీఏ పీఓ బి. రాహుల్, వివిధ శాఖల అధికారులు ఘన స్వాగతం పలికారు.

మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

టీ మీడియా, అక్టోబరు 25, వనపర్తి బ్యూరో :

వనపర్తి పట్టణంలో మారెమ్మ కుంట 15 వ వార్డుకు చెందిన కమ్మరి లక్ష్మణ్ శుక్రవారం మరణించడం జరిగింది. స్థానిక కాంగ్రెస్ నాయకులు రఘు యాదవ్ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో నాయకులు టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, సురేష్, రాహుల్, శేఖర్ యాదవ్, గోపాల్ యాదవ్ అందరూ కలిసి మరణించిన కమ్మరి లక్ష్మణ్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది.

బాదిత కుటుంబానికిజమాల్ ఖాన్ 5000 వితరణ

టీ.మీడియా,అక్టోబర్25,చింతూరు:

చింతూరు మండల కేంద్రంలో అస్వస్థకు గురై మృతి చెందిన లక్ష్మి కుటుంబానికి జెకె సిటీ చైర్మన్ జమాల్ ఖాన్ శుక్రవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయలను అందజేశారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ భద్రాచలం ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందిన లక్ష్మి మృతదేహాన్ని చింతూరు తరలించగా పలువురు కుటుంబాన్ని సందర్శించి సంతాపాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెకేసి ట్రస్ట్ సభ్యులు ఎస్ కే రియాజ్. షారుక్ తదితరులు పాల్గొన్నారు.

గవర్నర్ సమావేశానికి హాజరైన తేగడం ఉపాధ్యాయిని

టీ.మీడియా,అక్టోబర్25,చర్ల

రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ప్రముఖ పుణ్యక్షేత్రమైన భద్రాచలానికి వచ్చిన క్రమంలో ఐటీడీ విశ్రాంత భవన్‌లో శుక్రవారం జరిగిన ప్రత్యేక సమావేశానికి తేగడం హైస్కూల్ నందు హిందీ భాష పండితురాలుగా విధులు నిర్వహిస్తున్న తురుమెళ్ళ కళ్యాణికి ప్రత్యేక ఆహ్వానం వచ్చింది. దీంతో ఆమె ఆ కార్యక్రమంలో హాజరయ్యారని మండల విద్యాశాఖ అధికారి పరిటాల వెంకట రమణారావు తెలిపారు. గవర్నర్ అధికారిక పర్యటనలో భాగంగా జిల్లాలో విభిన్న రంగాల్లో ప్రఖ్యాతి గడించిన 25 మంది మహిళామణులైన కవులు, కళాకారులు, రచయితలు, ప్రకృతి ప్రేమికులు, క్రీడాకారులతో గవర్నర్ సమావేశానికి చర్ల మండలం తేగడ జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో ఇటీవల 2024 డీఎస్సీలో హిందీ ఉపాధ్యాయినిగా నియమితురాలైన ఈమెకు ప్రత్యేక ఆహ్వానం అందడం మన మండలానికి గర్వకారణం అని మండల విద్యాశాఖ అధికారి తెలిపారు. గవర్నర్ సమావేశ కార్యక్రమంలో పాల్గొని తన కవితతో కూడిన జాతీయ స్థాయి హిందీ సంకలనాన్ని గవర్నర్‌కి అందించి ప్రత్యేక ప్రశంసలు పొందారు.

కారులో చెలరేగిన మంటలు..

-నలుగురు భారతీయులు సజీవ దహనం

టీ మీడియా, అక్టోబరు 25, టొరంటకెనడాలోని టొరంటో సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. టొరంటో సమీపంలో అర్ధరాత్రి సమయంలో ఓ టెస్లా కారు రోడ్డు డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు భారతీయులు సజీవ దహనమయ్యారు. మృతుల్లో ఇద్దరు గుజరాత్‌లోని గోద్రాకు చెందిన వారిగా అధికారులు గుర్తించారు. అయితే ప్రమాదానికి కారణమైన టెస్లా కారు సెల్ఫ్ డ్రైవింగ్ కారా? కాదా? అనే విషయం ఇంకా స్పష్టంగా తెలియరాలేదు. అసలేం జరిగిందంటే.గోద్రాకు చెందిన కేతా గోహిల్ (30), నిల్ గోహిల్ (26), మరో ఇద్దరు వ్యక్తులతో టెస్లా కారులో గురువారం అర్ధరాత్రి ప్రయాణిస్తున్నారు. అయితే, వీరు ప్రయాణిస్తున్న కారు టొరంటో సమీపంలోకి రాగానే డివైడర్‌ను ఢీ కొట్టింది. అనంతరం కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. ప్రమాదం అనంతరం కారు బ్యాటరీకి మంటలు అంటుకున్నాయి. ఈ ప్రమాదంలో కారులో ప్రయాణిస్తున్న నలుగురు వ్యక్తులు ప్రాణాలు కోల్పోయారు. ఇటీవలే కెనడా పౌరసత్వం పొందిన వ్యక్తి కూడా ఈ ప్రమాదంలో మరణించాడు. రోడ్డుపై ఇతర వాహనదారులు కారులోని వారిని రక్షించేందుకు యత్నించారు. ఈ క్రమంలో రోడ్డుపై భారీ మొత్తంలో వాహనాలు నిలిచిపోయాయి. కొందరు కారు అద్దాలు పగలగొట్టి వారిని రక్షించేందుకు యత్నించారు. కానీ ఎంత ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. అది ఎలక్ట్రిక్ కారు కావడంతో మంటలను ఆర్పడానికి అధిక మొత్తంలో నీరు అవసరం అయ్యాయి. మంటలను పూర్తిగా ఆర్పివేయబడిన తర్వాత, కారు బ్యాటరీ సెల్‌ను ఇసుకతో నింపి డంప్ యార్డ్‌కు తరలించామని టొరంటో ఫైర్ డిప్యూటీ చీఫ్ జిమ్ జెస్పోప్ మీడియాకు తెలిపారు.ఈ ఏడాది జూలైలో ఇలాంటిదే మరో ఘటన చోటుచేసుకుంది. కెనడాలో పంజాబ్‌కు చెందిన ముగ్గురు విద్యార్థులు ప్రయాణిస్తున్న కారు హైవేపైకి దూసుకెళ్లడంతో ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో ముగ్గురు ప్రయాణికులు వాహనంలో నుంచి కిందపడిపోవడంతో తీవ్ర గాయాలపాలై అక్కడికక్కడే మృతి చెందారు. ఈ ఘటనలో కారు డ్రైవర్‌కు తీవ్ర గాయాలయ్యాయి.

పిఎం విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన

పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము

టీ మీడియా, అక్టోబరు 25, వనపర్తి బ్యూరో

: వనపర్తి జిల్లా కేంద్రంలోని రామాలయం దగ్గర ఉన్న పిఎం విశ్వకర్మ ట్రైనింగ్ సెంటర్ ను సందర్శించిన వనపర్తి పట్టణ బిజెపి అధ్యక్షుడు బచ్చు రాము ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రధాని నేరుగా లబ్ధిదారులకు పీఎం విశ్వకర్మ 18 కుల వృత్తుల వారికి లక్ష రూపాయల నుండి పది లక్షల వరకు అతి తక్కువ వడ్డీకి రుణాలు ఇవ్వడం జరుగుతుంది వారికి ట్రైనింగ్ ఇవ్వడం లో భాగంగా వనపర్తి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము మాట్లాడుతూ మీరు కుల వృత్తుల వారిగా లోన్ తీసుకొని మరల తిరిగి తక్కువ వడ్డీతో కట్టతే తిరిగి మరల రుణం అధికంగా పది లక్షల వరకు కేంద్ర ప్రభుత్వం నేరుగా మీ అకౌంట్లో జమ చేయడం జరుగుతుంది. వనపర్తి పట్టణంలో దాదాపు 3,500 వరకు నమోదు చేసుకోవడం జరిగింది. దాన్లో భాగంగా ట్రైనింగ్ ఇప్పటివరకు దాదాపు 700 మంది ట్రైనింగ్ సెంటర్ కు వెళ్లడం జరిగింది. దానిలో భాగంగా లక్ష రూపాయలు నేరుగా బ్యాంకర్స్ వారి అకౌంట్ కు వందల మందికి జమ చేయడం జరిగింది. ఇంకా రానివారికి విడుదల వారీగా వాళ్ల కులవృత్తులను బట్టి వస్తుంది. కాబట్టి ఎవరు కూడా అధైర్య పడవద్దు కచ్చితంగా ప్రతి ఒక్కరికి కేంద్ర ప్రభుత్వ పథకాలు నేరుగా సభ్యత్వం చేసుకుంటే లబ్ధి పొందుతారని నరేంద్ర మోడీ పిలుపు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వనపర్తి పట్టణ బిజెపి ప్రధాన కార్యదర్శి రాయన్నసాగర్, నవీన్ చారి, వనపర్తి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షుడు చాణిక్య, వనపర్తి పట్టణ బిజెపి ఉపాధ్యక్షుడు మోహన్ సాగర్ పాల్గొనడం జరిగింది.

అర్హత పేరుతో సర్కారు మెలిక

మొదటిపేజీ తరువాయి

సంబంధిత లబ్ధిదారుని ఫోన్ నెంబరుకు వస్తుందన్నారు. పట్టణ ప్రాంతాల్లో 24గంటలు, గ్రామీణ ప్రాంతాల్లో 48 గంటల్లో గ్యాస్ సిలిండర్లు డెలివరీ చేయడం జరుగుతుందన్నారు. సిలిండర్ డెలివరీ అయిన 48 గంటల్లో లబ్ధిదారులని అకౌంట్‌కు డిబిటి ద్వారా సబ్సిడీ మొత్తాన్ని జమ చేయడం జరుగుతుందని మంత్రి నాదెండ్ల పేర్కొన్నారు. ఈ పథకం అమల్లో ఏదైనా సమస్యలు ఎదురైతే పరిష్కారం కోసం 1967 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ పథకం అమలుకు సంబంధించి ఇప్పటికే మూడు ఆయిల్ కంపెనీలతో మాట్లాడటం జరిగిందని, ఆయి కంపెనీల వద్ద నున్న డేటా, ప్రభుత్వం వద్ద నున్న డేటాను అనుసంధాన పరుస్తూ ఈ పథకాన్ని అమలు చేయడం జరుగుతుందన్నారు. ఇప్పటికే ఆయిల్ క ంపెనీలకు రూ.894.92కోట్లు ఈనెల 29న చెక్కు రూపేణా చెల్లించడం జరిగిందన్నారు.ధరల స్థిరీకరణకూ ఓ కమిటీని సిఎం వేయడంజరిగిందని, ఛైర్మన్‌గా పౌరసరఫరాల శాఖ మంత్రి, ఆర్థిక,వ్యవసాయ శాఖల మంత్రులు కమిటీలో సభ్యులుగా ఉన్నారన్నారు. కమిటీ ఏర్పాటు అనంతరం కందిపప్పురేటును రూ.180 నుంచి రూ.160లకి, అనంతరం రూ.150కి తగ్గించే విధంగా హోల్‌సేల్ డీలర్లతో మాట్లాడటంజరిగిందన్నారు. ఎవరూ ఊహించని విధంగా రేషన్ డిపోల ద్వారా కందిపప్పు రూ.67లకే అందజేయడం జరుగుతుందన్నారు. పామాయిల్ పై ఉన్న కస్టమ్ డ్యూటీని కేంద్రం 7శాతం నుంచి 27శాతానికి పెంచిన నేపథ్యంలో రూ.92లుగా ఉన్న ధాన ధర రూ.130లకు పెరిగిందన్నారు. కమిటీచొరవ తీసుకుని ధాన ధర రూ.110లకు తగ్గించి రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 2300 అవుట్ లెట్స్ ద్వారా ప్రజలకు పంపిణీచేయడం జరుగుతుందన్నారు. ఉల్లిపాయ, టమోటా ధరల నియంత్రణకు మార్క్ ఫెడ్ సహకారంతో రాయతీపై తక్కువ ధరలకే ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందని మంత్రి వివరించారు. జాతీయ ఆహార భద్రతాచట్టం కింద అర్హులైన వారందరికీ 2029 వరకు ఉచితంగా బియ్యాన్ని కేంద్రం పంపిణీ చేయనుందని, ఇందులో రాష్ట్రంలో తెల్లరంగు కార్డుల్లో 60శాతం కార్డులకు మాత్రమే ఈ పథకం వర్తింపు అవుతోందని,మిగిలిన 40శాతాన్ని రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నట్లు మంత్రి నాదెండ్ల వెల్లడించారు. ఈ మీడియా సమావేశంలో పౌరసరఫరాలశాఖ కమిషనరు వీరపాండియన్, పౌరసరఫరాల సంస్థ ఎండి మనజీర్ జిలానీ సమూన్ పాల్గన్నారు.

పవర్‌లూమ్స్ పై మళ్లీ..

మూడు దశాబ్దాల క్రితం దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో చేనేత మగ్గాలు విరివిగా ఉండేవి. వీటిపైనే అనేక రకాల రంగురంగుల చీరలు, వస్త్రోత్పత్తులు జరిగేవి. దీన్ని దృష్టిలో పెట్టుకుని ఆనాటి ఎంపీ ప్రగడ కోటయ్య అనే నేత పార్లమెంట్‌లో పవర్‌లూమ్స్‌పై తయారు చేసే పలు రకాల రంగుల అద్దకం చీరల ఉత్పత్తులపై నిషేధం విధించాలని డిమాండ్ చేయగా, కేంద్రం జీవో జారీ చేసింది. ఈ తతంగమంతా మూడు దశాబ్దాల క్రితం జరగగా, నేటికి ఆ జీవోతో చేనేత జౌళి శాఖ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దాడులకు తెగబడుతూ పవర్‌లూమ్స్ వస్త్ర వ్యాపారులను బెంబేలెత్తిస్తున్నారు. కాలక్రమేణా చేనేత మగ్గాలు ఉనికిని కోల్పోయి అరకొరగా మారగా, పవర్‌లూమ్స్ యుగం మొదలైంది. అయినా ఆ కాలానికి అనుగుణంగా తీసిన ఆ జీవోకు చేనేత, జౌళిశాఖ విజిలెన్స్ అధికారులు జీవం పోస్తూ ఇప్పుడు కూడా అమలు చేస్తూ జూలు విదిలిస్తున్నారు. దాంతో భయాందోళనకు గురైన పవర్‌లూమ్స్ వస్త్ర వ్యాపారులు, కార్మికులు ఉపాధిని కోల్పోయి ఆందోళనకు దిగడంతో కాలం చెల్లిన ఆ జీవో వ్యవహారం తెరపైకి చేరి అన్ని వర్గాల్లో చర్చనీయాంశంగా మారింది.

గవర్నర్ కి ఎంపీ రఘురామిరెడ్డి ఘన స్వాగతం

-భద్రాద్రి విశిష్టత పై ప్రజెంటేషన్

టీ మీడియా,అక్టోబర్ 25, ఖమ్మం బ్యూరో :

ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన తెలంగాణ గవర్నర్ విష్ణుదేవ శర్మ కి ఘన స్వాగతం పలికిన ఖమ్మం జిల్లా పార్లమెంటు సభ్యులు రామసహాయం రఘురామిరెడ్డి గత ఆగస్టులో తాను చేసిన ఆహ్వానాన్ని మన్నించి,ఉమ్మడి ఖమ్మం జిల్లా పర్యటనకు విచ్చేసిన గవర్నర్ కి, ఉమ్మడి జిల్లాకు చెందిన ప్రజా ప్రతినిధులు జిల్లా కలెక్టర్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెంలో ఘన స్వాగతం పలికారు. తదుపరి భద్రాద్రి కొత్తగూడెం ఐ డి ఓ సి లో జరిగిన ఉన్నతాధికారుల సమీక్ష సమావేశంలో పాల్గొని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల స్థితి గతులను' కావలసిన అభివృద్ధి. సంక్షేమ పథకాల గురించి గవర్నర్ కి తెలియజేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఉన్న దేశంలో నే పెద్దదైన సింగరేణి కంపెనీ గురించి ,కే టి పి ఎస్, హెవీ వాటర్ ప్లాంట్. పేపర్ బోర్డ్ మొదలగు పరిశ్రమలను అభివృద్ధి చేయటం గురించి వివరించారు అలాగే దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన భద్రాద్రి సీతారామచంద్రస్వామి దేవాలయం గురించి తెలియజేశారు.ఈ జిల్లాలోని గిరిజనులు,వెనుకబడిన తరగతులకు చెందిన ప్రజల ఉన్నతి కోసం కావాల్సిన పథకాల గురించి చర్చించారు. ఖమ్మం జిల్లాకి విచ్చేసిన గవర్నర్ గారికి ఖమ్మం జిల్లా ఐ డి ఓ సి ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ తో పాటు ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఘనంగా స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జరిగిన ఖమ్మం జిల్లా ఉన్నతాధికారుల సమీక్ష సమీక్ష సమావేశంలో పాల్గొని జిల్లా అభివృద్ధిపై విస్తృతంగా చర్చించి ఖమ్మం జిల్లా యొక్క అభివృద్ధికి కావలసిన ప్రణాళికల గురించి గవర్నర్ కి తెలియజేశారు. ఈ సందర్భంగా గవర్నర్ స్పందిస్తూ విద్యాదికులు, డైనమిక్ పార్లమెంట్ సభ్యులైన రఘురాం రెడ్డి గారి సేవలను ఉపయోగించుకొని జిల్లా అభివృద్ధి కొనసాగించాలని అధికారులకు, ప్రజలకు సూచించారు.

తొలిరోజే పత్తి కొనుగోళ్లపై లొల్లి

- కొనసాగుతున్న చర్చలు - 8 నుండి 12% తేమ ఉంటే కొనుగోలు: సిసిఐ.

టీ మీడియా, అక్టోబరు 25,ఆదిలాబాద్ బ్యూరో :

ఆదిలాబాద్ మార్కెట్ లోని పత్తి కొనుగోళ్లలో తొలి రోజే లొల్లి ఏర్పడింది. దీంతో పత్తి కొనుగోళ్లలు ప్రతిష్ఠంభన నెలకొంది. పత్తి లో తేమ 8 నుండి 12% లోపు ఉంటేనే కొనుగోలు చేస్తామని భారత కాటన్ కార్పొరేషన్ (సీసీఐ) మొండికేసింది. శుక్రవారం ఉదయం 10 గంటలకు పత్తి కొనుగోలు ప్రారంభించేందుకు జిల్లా కలెక్టర్ రాజార్షి షా, మార్కెటింగ్ ఆర్జెడి శ్రీనివాస్, సీసీఐ అధికారులు మార్కెట్ యార్డుకు వచ్చారు. అప్పటికే వందలాది పత్తిలోడు తో వాహనాలు మార్కెట్ యార్డ్ కు తరలివచ్చాయి. పత్తిలో తేమశాతం సగటున 17 నుండి 23% ఉండడంతో నిబంధనల ప్రకారం కొనుగోలు చేసేది లేదని సీసీఐ అధికారులు తేల్చి చెప్పారు. 12 శాతం లోపు ఉంటేనే కొనుగోలు చేస్తామని హుకుం జారీ చేశారు. దీంతో రైతుల్లో ఆగ్రహం పెల్లు బుకింది.

నాలుగు గంటల పాటు కలెక్టర్ చర్చలు..

రైతులు, వ్యాపారులతో ఆదిలాబాద్ కలెక్టర్ పలుదాఫాలుగా చర్చలు జరిపినా మధ్యాహ్నం 2.30 గంటల వరకు తేమ శాతం పైనే పేచీ జరిగింది. వ్యాపారులు, అధికారులు ఒక్కటై రైతులను నిండా మోసం చేస్తున్నారని పలువురు రైతులు నిలదీశారు. పంట చేతికి వచ్చేవరకు లక్షలు వెచ్చించినా.. మార్కెట్లో మాత్రం ధర లేక నష్టపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తేమశాతం పరిగణనలోకి తీసుకోకుండా కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్ చేశారు. బోథ్ ఎమ్మెల్యే జాదవ్ అనిల్ మార్కెట్ యార్డ్ కు చేరుకొని రైతుల నిరసనకు మద్దతు తెలిపారు.

స్తంభించిన పత్తి కొనుగోళ్లు..

జిల్లా కలెక్టర్ రాజార్షి షా రైతులను వ్యాపారులను నచ్చచెప్పే ప్రయత్నం చేశారు. ధర విషయంలో పత్తి క్వింటాలకు రూ 7,150 మాత్రమే చెల్లిస్తామని, అది కూడా 8 నుండి 12% లోపు మాత్రమే తేమ ఉండాలని చెప్పారు. ఇందుకు రైతులు అంగీకరించకపోవడంతో మధ్యాహ్నం రెండున్నర గంటల వరకు పత్తి కొనుగోళ్లు ప్రారంభం కాలేదు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన రైతులు నీరు, భోజనం లేక అల్లాడిపోయారు. డి.ఎస్.పి జీవన్ రెడ్డి ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

హామీలకే పరిమితమైన అభివృద్ధి పనులు

మహాసభలలో ప్రజాపోరాటాల రూపకల్పన

టీ మీడియా, అక్టోబర్ 25,కారేపల్లి :

అబివృద్ధి పనులు హామీలకే పరిమితమవుతున్నాయని తప్ప అమలుకు నోచుకోవటం లేదని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావు విమర్శించారు. అమరజీవి కామ్రేడ్ దమ్మాలపాటి వెంకటయ్యనగర్‌లోని కామ్రేడ్స్ భూక్య జగ్యా, రేపాకుల లాలయ్య గార్ల ప్రాంగణంలో నవంబర్ 10 న జరగనున్న సీపీఐ(ఎం) మండల మహాసభల సన్నహాక సమావేశం తలారి దేవప్రకాశ్ అధ్యక్షతన జరిగింది. ఈసమావేశంలో నాగేశ్వరరావు మాట్లాడుతూ కారేపల్లి మండలానికి సీతారామ ప్రాజెక్టు నీరు అందిస్తామన్న పాలకుల హామీ ఎప్పటికి అమలు అవుతుందో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఏజన్సీ మండలంలో సరైన వైద్య సేవలు లేవన్నారు. 24 గంటల పీహెచ్‌సీ ఉన్న దానిలో మందుల కొరత వేధిస్తుందన్నారు. 108 వాహనం లేక వైద్యం అందక అవస్థలు పడుతున్నారన్నారు. విద్యాపరంగా కారేపల్లి మండల కేంద్రంలో డిగ్రీ కళాశాల, బీసీ హాస్టల్ సొంత భవనం, 50 పడుకల ఆసుపత్రి మంజూరు చేయాలన్నారు. సింగరేణి ఓసీ సోలార్ విద్యుత్ ప్లాంట్, ఏకలవ్య స్కూల్ లలో స్థానికులకే ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించటం ద్వారా ఈ ప్రాంత నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుందన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్షులు తలారి చంద్రప్రకాశ్ మాట్లాడుతూ గత పాలకుల తప్పిదాలను నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సరి చేస్తూ ప్రజారంజక పాలను బాటలు వేస్తుందన్నారు. కారేపల్లి మండలంలో కావల్సిన అభివృద్ధికి తమ వంతు ప్రభుత్వం దృష్టికి తీసుకవచ్చి మంజూరు చేయిస్తామన్నారు. ప్రజాసమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకవస్తూ సీపీఐ(ఎం) నిర్మాణాత్మక పాత్ర పోషిస్తుందన్నారు. మహాసభలు జయప్రదం కావాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూరి రాంబాబు, భూక్య రంజిత్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి కే నరేంద్ర, వజ్జా రామారావు, రేగళ్ల మంగయ్య, బానోత్ బన్సీలాల్, యనమనగండ్ల రవి, ముక్కా సీతారాములు, తుమ్మోజు రామ్మూర్తి, కరపటి సీతారాములు, మద్దెల నాగయ్య, వల్లభనేని మురళి, ఎండి ఇస్మాయిల్, కేశగాని ఉపేందర్, ముండ్ల ఏకాంబరం, కొండలరావు, బందేలి, శ్రీను, వెంకటేశ్వర్లు, బాలు, నాగేశ్వరరావు, భద్రయ్య, రాయమల్లు, పిచ్చయ్య, చందర్, సైదులు పాల్గొన్నారు.

వాసులకు ఉచిత మెగా వైద్య శిబిరం

టీ మీడియా ,అక్టోబర్ 25 ,పెద్దదోర్నాల:

పెద్ద దోర్నాల మండలంలోనిఅటవీ శాఖ వారి ఆధ్వర్యంలో నల్లగుంట్ల గూడెం, పోతన్న గూడెం, అయ్యన్న కుంట, కొర్రప్రోలు మరియు పెద్ద మంతనాల . గూడెంలకు చెందిన చెంచు గిరిజనులకు నల్లగుంట్ల గూడెం నందు ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. వైద్య శిబిరానికి డాక్టర్ శంకర్ రెడ్డి – మెడికల్ ఆఫీసర్, జనరల్ విభాగం, డాక్టర్ కవిత. డాక్టర్ లావణ్య. గైనకాలజీ డాక్టర్ మరియు గౌస్ మొహిద్దిన్ సి హెచ్ ఓ, కొర్రప్రోలు వారు విచ్చేసి వైద్య శిబిరానికి హాజరైనటువంటి చెంచు గిరిజనులకు వైద్య పరీక్షలు నిర్వహించినారు. అవసరమైన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగినది.సుమారు 100 మంది పైగా గూడెం వాసులు విచ్చేసి ఈ యొక్క కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొనడమైనది. ఈ కార్యక్రమములో . ఏ వేణు సబ్ డి.ఎఫ్.ఓ, దోర్నాల, శ్రీమతి ఏ . ప్రసన్న జ్యోతి ఎఫ్.ఆర్.ఓ, కొర్రప్రోలు , షేక్ అన్వర్ బాష ఎఫ్.ఎస్.ఓ, ఫారెస్ట్ బీటు అధికారులు మరియు డి. ఎన్. ఎం ఏ.ఎన్ఎం.లు వైద్య సిబ్బంది హజరైనారు.

అంగన్‌వాడీల కేంద్రంలో శిక్షణా ఐఏఎస్‌ల సందడి

ముగిసిన ఐఏఎస్‌ల పర్యటన

టీ మీడియా, అక్టోబర్ 25,కారేపల్లి :

కారేపల్లి మండలంలో పర్యటిస్తున్న ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్ లు శుక్రవారంతో చివరిరోజు పర్యటన ఉసిరికాయలపల్లిలో జరిగింది. ఉసిరికాయలపల్లి అంగన్‌వాడీ సెంటర్‌ను సందర్శించిన ఐఏఎస్ బృందం కేంద్రంలోని నిర్వహిస్తున్న కార్యక్రమాలను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్భంగా 15 రకాల పోషక విలువలు కల్గిన వంటలను వండి ఐఏఎస్ బృందానికి చూపించారు. ఆరోగ్య ఉపకేంద్రంలో ప్రజలకు అందుతున్న సేవలను అడిగి తెలుసుకున్నారు. గర్భిణిలు, చిన్న పిల్లలకు ఇస్తున్న టీకాలు ఐఏఎస్ బృందానికి వైద్య సిబ్బంది వివరించారు. ఈసందర్భంగా మహిళలలతో కలిసి తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను తయారు చేసి అడి పాడారు. శిక్షణఐఏఎస్‌ల పర్యటన ముగియటంతో వారికి అధికారులు శాలువలతో సన్మానించారు. ఎంపీడీవో కార్యాలయంలో మిషన్ భగీరథ, అటవీశాఖ అధికారులతో సమావేశమై ఆ శాఖలు నిర్వహిస్తున్న పనులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల అధికారుల సేవలను ట్రైనీ ఐఏఎస్, ఐపీఎస్‌లు కొనియాడారు. ఈకార్యక్రమంలో ఎంపీడీవో సురేందర్, ఏపీవో రవీంద్ర ప్రసాద్, సీడీపీవో దయామణి, గ్రామపంచాయతీ స్పెషల్ ఆఫీసర్ సందీప్ తదితరులు పాల్గొన్నారు.

పల్లెల అభివృద్ధి కూటమి ప్రభుత్వ ధ్యేయం

టీ మీడియా ,అక్టోబర్ 25, పెద్ద దోర్నాల:

పెద్ద దోర్నాల మండలంలోని కటకానిపల్లెలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ. చేసిన తెలుగుదేశం గ్రామ నాయకులు రావెళ్ల సత్యనారాయణ. తెలుగుదేశం నాయకులు ఎస్.కె. మంజూరు. గ్రామ తెలుగుదేశంపార్టీ నాయకులు,కార్యకర్తలతో కలిసి భూమి పూజచేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు.రావెల సత్యనారాయణ. మాట్లాడుతూ .ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి, సీసీ రోడ్డునిర్మాణానికి శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు.గత ప్రభుత్వం 5 ఏళ్ళల్లో అభివృద్ధి చేసిందేమీ లేదన్నారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి అతి తక్కువ సమయంలో గ్రామాల్లో పూర్తిస్థాయిలో సిమెంట్ రోడ్లు, కు కృషి చేసిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయం అధికారులు.కూటమి పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కుక్కలు,కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడండి

టీ మీడియా, అక్టోబర్ 25,కారేపల్లి:

కారేపల్లి గ్రామ పంచాయతీలో కుక్కలు, కోతుల బెడద నుంచి ప్రజలను కాపాడాలని జిల్లా మైనార్టీ నాయకులు షేక్ గౌసుద్దీన్ అధికారులను కోరారు. సింగరేణి గ్రామ పంచాయతీ పరిధిలోని పలు కాలనీలలోని కోతులు,కుక్కల తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ఒక్కో బజారులో 50 నుంచి 60 కుక్కలు వందల సంఖ్యలో కోతులు ఉండడంతో చిన్నారులు, వృద్ధులు నడిచి వెళ్లాలంటే భయాందోళన చెందుతున్నారు అన్నారు. కోతుల బెడద విద్యార్థులకు ప్రాణ సంకటంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. రాత్రులు కుక్కల అరుపులతో నిద్రలేని పరిస్థితులు ఉన్నాయంటే ఎంతటి విపత్కర పరిస్థితులు ఉన్నాయో ప్రత్యేకంగా చెప్పనక్కర లేదన్నారు . ప్రధానంగా రైల్వే స్టేషన్ రోడ్డు లో ఎంతో మంది చిన్నారులు కుక్కకాటుకు గురైనట్టు గుర్తు చేశారు .దీంతో మహిళలు భయకంపితులు కావడంతో పాటు కోతి కాటుకు గురైతున్నట్టు పేర్కొన్నారు. దీనిపై అధికారులు తక్షణమే స్పందించి, సమస్యను పరిష్కారం చేయాలని విజ్ఞప్తి చేశారు.

నైపుణ్యాల పెంపుతోనే పనితీరు మెరుగు

-ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ బీవీఏ కృష్ణమూర్తి..

టీ మీడియా, అక్టోబర్ 25, మహానంది:

నైపుణ్యాల పెంపుతోనే పనితీరు మెరుగు పరుచుకోవాలని నంద్యాల జిల్లా ఫీల్డ్ డైరెక్టర్ ప్రాజెక్టు టైగర్ బీవీఏ కృష్ణమూర్తి పేర్కొన్నారు. శుక్రవారం మహానందిలోని పర్యావరణ విద్యాకేంద్రంలో 'ఎం స్ట్రిప్స్, అటవీ సంరక్షణ' అంశాలపైఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బయోడైవర్సీ, పెట్రోలింగ్, జీపీఎస్ మ్యాపింగ్, అగ్నిప్రమాదాల నివారణ, వాటరెడ్ వంటివి యూఎన్ పీ(యునైటెడ్రాంట్షన్ డెవలప్మెంట్) ద్వారా మరిన్ని అధునాతన విధానాలను అమలు చేయడం జరుగుతుందన్నారు. వన్యప్రాణుల సంరక్షణలో ప్రజల సంపూర్ణ సహకారం తీసుకోవడంలో, సిబ్బంది మరింత చొరవ తీసుకొని అవగాహనలు పెంచాలన్నారు. ప్రస్తుతంఅక్టోబర్, నవంబర్, డిసెంబర్ మాసాల్లో పులులు సంతానం కోసం జత కలిసే ప్రక్రియలో ఉంటాయన్నారు. అడవిలోకి ఎలాంటి అనుమతులు లేకుండా పోరాదని తెలుపాలన్నారు. ఎవరైనా అత్యవసరంగా వెళ్లాలని ఉంటే వారి ఆధార్ కార్డులు వెంట ఉంచుకోవడం అవసరమన్నారు. అడవిలో వన్యప్రాణులు మినహా, జన సంచారం ఉండరాదని తెలిపారు.నల్లమల అడవి శ్రీశైలం నుంచి శేషాచలం అడవుల వరకు గ్రీన్ కారిడార్ ప్రభుత్వం ప్రకటించినవిషయాన్ని వివరించారు. ఈ కార్యక్రమంలో నంద్యాల డివిజన్ అటవీశాఖ డిప్యూటీ డైరెక్టర్ అనురాగ్ మీనా, మహానంది ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దినేష్ రెడ్డి, డిఆర్ఓ హైమావతి, అటవీ శాఖ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తిరుపతి దేవస్థానం నిధులతో అభివృద్ధి పనులు

టీ మీడియా, అక్టోబర్ 25, మహానంది:

మహానందిలో రూ.1.60 కోట్లతో తిరుమల తిరుపతి దేవస్థానం నిధులతో అభివృద్ధి పనులు చేపట్టామని తిరుమల తిరుపతి దేవస్థానం ఏఈఈ లక్ష్మీపతి పేర్కొన్నారు. శుక్రవారం మహానందిలో రూ.1.60 కోట్లతో నిర్మించిన తితిదే వసతిగదుల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానందికి గతంలో తితిదే ఇచ్చిన మాట ప్రకారం గ్రౌండ్ లెవెల్ వసతిగదులు నిర్మించామని, దీనిపైన మరో రూ 3 కోట్ల తితిదే నిధులతో మహానంది దేవస్థానంవారే గదులు నిర్మించుకుంటారని అన్నట్లు తెలిపారు. మీరు వెంట మహానంది ఏ ఈ శ్రీనివాసులు పాల్గొన్నారు.

బీరు సీసాలో బల్లి..

-వికారాబాద్ జిల్లాలోఘటన

టీ మీడియా, అక్టోబరు 25, వికారాబాద్ :

జిల్లాలో పార్టీ చేసుకుందామని పెద్ద ఎత్తున బీర్లు కొనుగోలు చేసిన ఓ వ్యక్తికి చేదు అనుభవం ఎదురైంది. బడ్‌వైజర్ బీరు తాగుదామని ఓపెన్ చేయబోయిన వ్యక్తికి అందులో బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో షాకైన వ్యక్తి.. బాటిల్‌ను ఓపెన్ చేయకుండానే తీసుకెళ్లి తనకు మందు అమ్మిన వైన్ షాపు యజమాని ముందుంచాడు. కానీ తనకేమీ సంబంధం లేదని దబాయించడంతో సదరు వ్యక్తి వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు.వివరాల్లోకి వెళ్తే.. వికారాబాద్ జిల్లా ధారూర్ మండలం కేరెల్లి గ్రామానికి చెందిన లక్ష్మీకాంత్ రెడ్డి, అనంతయ్య ఇద్దరూ పార్టీ చేసుకోవడానికి రూ.4వేల విలువైన మద్యాన్ని కొనుగోలు చేశారు. మండల కేంద్రంలోని ఓ వైన్ షాపు నుంచి బీర్లతో పాటు వివిధ బ్రాండ్లకు చెందిన మందును తీసుకున్నారు. తీరా పార్టీ చేసుకుందామని బీరు బాటిల్ ఓపెన్ చేయబోతే అందులో ఏదో తేడాగా కనిపించింది. అదేంటని క్షుణ్ణంగా పరిశీలించగా అతని దిమ్మతిరిగిపోయింది. బడ్‌వైజర్ బీరు బాటిల్లో చనిపోయిన బల్లి అవశేషాలు కనిపించాయి. దీంతో ఒక్కసారిగా షాకైన వాళ్లు.. వెంటనే తమకు మందు అమ్మిన వైన్ షాపునకు వెళ్లారు.బీరు బాటిల్‌లో బల్లి ఉందని చూపిస్తే సదరు వైన్ షాపు యజమాని తమకేమీ సంబంధం లేదని దబాయించాడు. కంపెనీ నుంచే అలా వచ్చి ఉంటుంది.. మేమేం చేస్తామంటూ నిర్లక్ష్యంగా సమాధానమిచ్చాడు. దీంతో లక్ష్మీకాంత్ రెడ్డి బీర్ బాటిల్ వీడియో తీసి సోషల్‌మీడియాలో పోస్టు చేశాడు. ఈ పోస్టు ఇప్పుడు వైరల్‌గా మారింది. దీనిపై మందుబాబులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు

విష సర్పాలు సంచారం

-వ్యాధులు కు నిలయాలుగా ఆ కాలనీలు

-భయాందోళనలో ప్రజలు

టీ మీడియా, అక్టోబర్ 25, మహానంది:

మహానంది మండలం మసీదుపురం గ్రామంలోని చాకిరి కుంట నిండి ఎస్సీ కాలనీలల్లోకి నీరు చేరి గత 20 రోజులుగా ఆ కాలనీవాసుల జీవనం దుర్భరంగా మారింది. తెలుగు గంగ కాలువ 13 బ్లాక్ నుండి వచ్చే నీటితో చాకిరికుంట నిండి ,మోత్కులపల్లి వైపు ఉండే అలుగునుండి నీరు బయటికి పోవాల్సి ఉంది. అయితే గత పాలకులు మోత్కులపల్లి వైపు ఉండే అలుగులను పూర్తిగా మూసివేయడంతో, చాకిరి కుంట నిండి నీరు ఎస్సీ కాలనీలు నీటి కుంటలను తలపిస్తున్నాయని, గత 20 రోజులుగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని కాలనీవాసులు సుబ్బారాయుడు, చిన్న రాయుడు తదితరులు పేర్కొన్నారు. నీరు నిలబడి ఉండడంతో, మహిళలు, వృద్ధులు, చిన్నారులు ననవాలంటే తీవ్ర అవస్థలు పడుతున్నారని పేర్కొన్నారు. కాలనీలలో నీరు చేరడంతో విషపురుగుల సంచారం పెరిగిందన్నారు. దీంతో దోమలకు ఈ వాతావరణం చక్కగా ఒద్దికగా దొరకడంతో అక్కడ దోమల సంఖ్య రోజురోజుకీ రెట్టింపవుతోందని,దోమలు వృద్ధి చెంది అంటూ వ్యాధులు , మలేరియా డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల బారిన పడుతున్నారని తెలిపారు.గతంలో ఈ సమస్యను అధికారులకు దృష్టికి ఎన్ని సార్లు తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు.ఇప్పటికైనా అధికారులు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిలిచిన నీరు పారుదల ముందుకు సాగే విధంగా చర్యలు చేపట్టాలని కోరుతున్నారు. శుక్రవారం మసీదుపురం గ్రామంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామస్తులు తహసిల్దార్ పి. రమాదేవి దృష్టికి ఈ సమస్యను ఆమె దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం వినతిపత్రం అందజేసి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు.

రహదారులను దిగ్బంధించిన రైతులు

టీ మీడియా, అక్టోబరు 25,చండీగఢ్ :

ధాన్యం సేకరణలో ఆలస్యాన్ని ఎండగడుతూ పంజాబ్ రైతులు రోడ్డెక్కారు. సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం) నేతృత్వంలో రైతులు శుక్రవారం పంజాబ్ నుండి వెళ్లే రహదారులతో పాటు ప్రధాన జాతీయ రహదారులను నాలుగు గంటల పాటు దిగ్బంధించారు. సమస్యలను పరిష్కరించి రైతుల పంటలను త్వరగా కొనుగోలు చేయాలని గతవారం రైతులు పంజాబ్ ప్రభుత్వానికి అల్టిమేటం జారీ చేసింది. ప్రభుత్వం స్పందించకపోవడంతో బుధవారం లుధియానాలో జరిగిన సమావేశంలో ఎస్‌కెఎం నిరసనకు పిలుపునిచ్చింది. ఫజిల్కా, బతిండా, బర్నాలా, లుధియానా జిల్లాలతో పాటు మండీలకు సమీపంలోని జాతీయ రహదారులపై ఆందోళనలు చేపట్టాలని రైతులు నిర్ణయించారు. గతవారం చండీగఢ్‌లో నిరసన ప్రదర్శన చేపట్టారు. అయితే అక్టోబర్ 19న ముఖ్యమంత్రి భగవంత్ మాన్ సమావేశానికి పిలుపునివ్వడంతో నిరసనను నాలుగురోజుల పాటు వాయిదావేశారు. ధాన్యం కొనుగోళ్లలో ఆలస్యానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధ్యత వహించాలని రైతు నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రైవేట్ వ్యక్తులకు సహాయం చేసేందుకు ధాన్యం సేకరణను ఆలస్యం చేస్తున్నారని మండిపడ్డారు.

పరిష్కరించకుంటే ఆందోళన ఉధృతం

ధాన్యం కొనుగోళ్లు, డిఎపి ఎరువుల కొరతపై ఆందోళనను ఉధృతం చేస్తామని ఎస్‌కెఎం, కిసాన్ మజ్దూర్ మోర్చా (కెఎంఎం) ప్రకటించాయి. శనివారం నుండి రాష్ట్రంలో నాలుగు ప్రాంతాల్లో ధర్నాలు చేపడతామని పేర్కొన్నాయి. మధ్యాహ్నం 1.00 గంట నుండి సంగ్రూర్, ఫగ్వారా, బటాలా, దగ్రు, సంగ్రూర్‌లోని బార్బర్‌కలాన్‌లలో ధర్నాలు నిర్వహిస్తామని, ట్రాఫిక్‌ను అడ్డుకుంటామని తెలిపాయి.

జీవన్‌రెడ్డి అనుచరుడి హత్య

-కేసులో నిందితుడికి రిమాండ్

టీ మీడియా, అక్టోబరు 25,జగిత్యాల :లో ఎమ్మెల్సీ టి.జీవన్‌రెడ్డి అనుచరుడు మారు గంగారెడ్డి హత్య కేసులో నిందితుడు బత్తిని సంతోష్‌ను పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు జగిత్యాల ఎస్పీ అశోక్‌కుమార్ తెలిపారు. జగిత్యాల గ్రామీణ మండలం జాబితాపూర్‌లో ఈ నెల 22న ఉదయం 8 గంటల ప్రాంతంలో బైక్‌పై ఇంటికి వెళుతున్న గంగారెడ్డిని అదే గ్రామానికి చెందిన బత్తిని సంతోష్ కారుతో ఢీకొట్టి కత్తితో దారుణంగా పొడిచి హత్య చేశాడు. ఈ కేసు జగిత్యాలలో సంచలనం సృష్టించగా.. జగిత్యాల రాజకీయాల్లో అలజడి రేగింది. హత్యకు నిరసనగా ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి దాదాపు 3 గంటల పాటు జగిత్యాల పాత బస్టాండ్ వద్ద ధర్నా నిర్వహించారు. దీంతో జిల్లా ఎస్పీ అశోక్‌కుమార్ స్వయంగా రంగంలోకి దిగారు. నిందితుడి వెనుక ఎవరైనా ఉండి ఉంటారని, రాజకీయ హత్యగా కుటుంబ సభ్యులు ఆరోపించారు. అయితే ఎట్టకేలకు నిందితుడిని శుక్రవారం రిమాండ్‌కు తరలించారు. హత్యకుగల కారణాలను పరిశీలిస్తే%% సంతోష్ కుటుంబానికి సంబంధించిన భూ వివాదాల్లో గంగారెడ్డి తలదూర్చుతున్నాడని గతం నుంచి సంతోష్‌కు కోపం ఉంది. 2020లో సంతోష్‌పై అట్రాసిటీ కేసు నమోదైంది. ఈ కేసు పెట్టించింది కూడా గంగారెడ్డేనని కోపంతో ఉన్న సంతోష్ 15 రోజుల క్రితం కేసు రాజీకోసం గంగారెడ్డితో మాట్లాడాడు. అప్పుడు ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో కసిపెంచుకున్న సంతోష్ పథకం ప్రకారం గంగారెడ్డిని హత్య చేసినట్లు ఎస్పీ తెలిపారు. నిందితుడి వెనుక ఇంకా ఎవరు ఉన్నారనే కోణంలో దర్యాప్తు కొనసాగుతుందని ఎస్పీ వివరించారు.

ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

టీ మీడియా, అక్టోబర్ 25, రామకృష్ణాపూర్బీక్యాతనపల్లి మున్సిపాలిటీ రామకృష్ణాపూర్ పట్టణంలోని కనకదుర్గ కాలనీకి చెందిన బర్ల హర్షవర్ధన్ అనే వ్యక్తి ఇటీవలే అనారోగ్యంతో చనిపోవడం జరిగింది.ఇతనికి భార్య ముగ్గురు పిల్లలుఉన్నారు,అందులో ఒకరు మానసిక వికలాంగుడైన కొడుకు ఉన్నాడు.ఇతనికి ఏ ఆధారం లేదని,స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న ఆత్మీయ చారిటబుల్ ట్రస్టు స్పందించి పద్దెనిమిది వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందించడం జరిగింది.ఎవరైనా దాతలు ఉంటే స్పందించి ఆ కుటుంబాన్ని అర్థికంగా ఆదుకోవాలని ఆత్మీయ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు కాయం తిరుపతి కోరారు.ఈ కార్యక్రమంలో సట్ల మహేందర్, తూముల సురేష్,బొద్దుల సతీష్, బీనవేన సంపత్,కనుకుంట్ల సుభాష్,జెట్టి శ్రీనివాస్,బొక్కల తిరుపతి,మోటం తిరుపతి పాల్గొన్నారు.

పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ కు మాజీ ఎంపీ నామ ఖండన

టీ మీడియా,అక్టోబర్ 25, ఖమ్మం :

చింతకాని మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పెంట్యాల పుల్లయ్య అరెస్ట్ ను బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తీవ్రంగా ఖండిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. ప్రజా సమస్యలపై పోరాడుతున్న బిఆర్ఎస్ నాయకులను తప్పుడు కేసులతో అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని నామ పేర్కొన్నారు. దాదాపు నాలుగు దశాబ్దాలుగా క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న పెంట్యాల పుల్లయ్య వారి కుటుంబం మొదటి నుండి ప్రజా సమస్యల పైన పోరాటం చేస్తున్నారని అటువంటి వారి పై కక్ష సాధింపులో భాగంగా వేధించడం సరి కాదు అన్నారు. రాజకీయాల్లో అధికారం శాశ్వతం కాదని, ప్రజల హక్కుల కోసం పోరాడే వారిని అరెస్ట్ చేయడం తగదన్నారు. ప్రజల సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడం, వాటికి పరిష్కార మార్గాలను సూచించడం ప్రజాస్వామ్య హక్కు అని నామ స్పష్టం చేశారు. ఈ హక్కులను అడ్డుకోవడం, నాయకులను అరెస్ట్ చేయడం ప్రజా హక్కులను హరించడమేనని వ్యాఖ్యానించారు. ప్రజాస్వామ్యంలో ప్రభుత్వ తీరును ప్రశ్నించడం, ప్రజల గొంతుకగా నిలవడం ఒక రాజకీయ పార్టీగా బిఆర్ఎస్ నేతల కర్తవ్యం అని వివరించారు. పెంట్యాల పుల్లయ్య పై పెట్టిన తప్పుడు కేసులను వెంటనే ఎత్తివేయాలని నామ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తాతా రంగారావు మృతి పట్ల మాజీ ఎంపి నామ సంతాపం

టీ మీడియా,అక్టోబర్ 25ఖమ్మం :

వైరా మండలం తాటిపూడి గ్రామానికి చెందిన ప్రముఖ రాజకీయ నాయకుడు తాతా రంగారావు మృతి పట్ల ఖమ్మం బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత మరియు ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు తన సంతాపాన్ని వ్యక్తం చేశారు. రంగారావు కుటుంబ సభ్యులతో నామ చరవాణి ద్వారా మాట్లాడి, రంగారావు మృతి పట్ల విచారం వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, వారికి ధైర్యాన్ని చెప్పారు. రంగారావు మూడు దశాబ్దాలుగా సుదీర్ఘ రాజకీయ జీవితంలో సేవలందించి, తాటిపూడి సర్పంచ్‌గా, ఎంపీటీసీ సభ్యుడిగా, వైరా విశాల సహకార పరపతి సంఘం అధ్యక్షుడిగా అనేక సేవలందించారన్నారు. ఆయన కృషి, ప్రజల పట్ల చిత్తశుద్ధితో పనిచేసిన విధానం నామ ప్రశంసించారు. తాతా రంగారావు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన అందించిన సేవలు స్ఫూర్తిదాయకమని అన్నారు. ఈ సందర్భంగా తాతా రంగారావు తో వున్నా అనుబంధాన్ని గుర్తు చేసుకున